జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 245 విశాఖపట్నం | శనివారం 22 మే 2021 | 8 పేజీలు | వెల : 5.00

# ఆయుర్వేద మందు అధ్యయనానికి జగన్ ఆదేశం

- నెల్లూరుకు ఐసీఎంఆర్ బృందం ఆయుర్వేద మందు అధ్యయనానికి ఐసీఎంఆర్ బృందం
- ఐసీఎంఆర్ బృందాన్ని పంపాలని సీఎం జగన్ ఆదేశం
- కరోనా కట్టడి చర్యలపై సీఎం సమీక్ష



అమరావతి,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: ఆనందయ్య ఆయుర్వేద మందుపై అధ్యయనానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారు. నెల్లూరు ఆయుర్వేదంపై శాస్త్రీయ నిర్ధారణ చేయించాలని అధికారులను ఆయన ఆదేశించారు. నెల్లూరుకు వైద్యులు, శాస్త్రవేత్తల బృందాన్ని పంపించాలన్నారు. కరోనా నియంత్రణ, వాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. బ్లాక్ ఫంగస్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు. ఆక్సిజన్ తీసుకునేటప్పుడు వినియోగించే నీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలనే సమాచారం వస్తోందని.. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని పటిష్టమైన ప్రోటోకాల్స్ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆక్సిజన్ సరఫరా పైపులు, మాస్క్‌లు ఇవన్నీ కూడా నిర్ణీత ప్రమాణాలున్న వాటినే వినియోగించాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా బెడ్ కెపాసిటీకి అనుగుణంగా ఆక్సిజన్ జనరేటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. జనరేటర్లను ఏర్పాటు చేసుకునే ఆస్పత్రులకు 30శాతం ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని సీఎం ఆదేశించారు.ముందస్తుగానే వారికి ఇన్సెంటివ్‌లు ఇవ్వడం ద్వారా చురుగ్గా ఆక్సిజన్ జనరేటర్లను ఏర్పాటు చేసుకునేలా వారిని ప్రోత్సహించవచ్చని సీఎం అన్నారు. కనీసం నాలుగు నెలల వ్యవధిలో అన్ని ఆస్పత్రుల్లో ఆక్సిజన్ జనరేటర్ల ఏర్పాటయ్యేలా చూడాలని సీఎం సూచించారు. 50 పడకలు, అంతకన్నా ఎక్కువ ఉన్న ఆస్పత్రుల్లో కచ్చితంగా ఆక్సిజన్ జనరేటర్ ప్లాంట్లు పెట్టాలని సీఎం ఆదేశించారు. కొత్తగా 100 టన్నుల ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలు పెడితే 20 శాతం ఇన్సెంటివ్ ఇస్తామని సీఎం తెలిపారు. గవర్నమెంట్ ఆస్పత్రుల్లో పిల్లల చికిత్స కోసం ఐసీయూ బెడ్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. 300 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం పైనా దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి మహమ్మారినైనా ఎదుర్కోనేందుకు ఈ ఏర్పాట్లు ఉండాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డిమాండ్‌కు తగినట్టుగా ఆక్సిజన్ రాష్ట్రంలోనే ఉత్పత్తి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్సిజన్ తయారీలో వినియోగించే జియోలైట్ కొరతను ఎదుర్కొనేందుకు కడపలో తయారీ పరిశ్రమను త్వరలో తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రోగులకు మంచి ఆహారం, ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యం బాగుండాలని సీఎం అన్నారు. ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నాం కాబట్టి, చిన్న చిన్న విషయాల్లో ఎలాంటి కొరత లాకుండా ఉండాలన్నారు. ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రతి ఆస్పత్రి నుంచి నివేదికలు తెప్పించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. రోగులకు అసౌకర్యంగా, అపరిశుభ్ర వాతావరణం (మిగతా 2లో..)

## ఎంపీ రఘురామకు సుప్రీం బెయిల్



దిల్లీ,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణ రాజుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. రఘురామ బెయిల్ పిటిషన్‌పై ఇరువైపులా పోటాపోటీగా వాదనలు సాగాయి. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ప్రభుత్వం తరపున దవే వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం కొన్ని షరతులు విధిస్తూ ఈ మేరకు తీర్పు వెలువరించింది. కస్టడీలోకి తీసుకొని విచారించేటంత తీవ్రమైన ఆరోపణలు కావని, అందువల్ల రఘురామకు కస్టోడియల్ విచారణ అవసరం లేదని సుప్రీం పేర్కొంది. అయితే, ఆయన దర్యాప్తుకు సహకరించాలని చెప్పింది. అవసరమైప్పుడు 24 గంటల ముందుగా అధికారులు ఆయనకు నోటీసులు ఇచ్చి విచారించవచ్చని సుప్రీం స్పష్టం చేసింది. అంతకు ముందు ఆర్మీ ఆస్పత్రి వైద్యుల బృందం సమర్పించిన నివేదికను సుప్రీం పరిశీలించింది. ప్రభుత్వం తరపున న్యాయవాది దుష్యంత్ దవే వాదనలు వినిపించారు. “ఆర్మీ ఆస్పత్రి నివేదికతో మేం విభేదించడం లేదు. ఆర్మీ ఆస్పత్రి నివేదికలో గాయాలకు గల కారణాలు లేవు. గుజరాత్ సొసైటీ కేసు ఆధారంగా బెయిల్ పిటిషన్ కొట్టివేయాలి. హైకోర్టులో ఇంకా మెరిట్ ఆధారంగా నిర్ణయం తీసుకోలేదు. అలాంటప్పుడు దాన్ని సవాలు చేస్తూ సుప్రీంలో ఎలా పిటిషన్ దాఖలు చేస్తారు?” అని దవే సుప్రీంకు తెలిపారు. రఘురామ రెండు వర్గాలను రెచ్చగొట్టేలా మాట్లాడారని అన్నారు.“ఎంపీ రఘురామ హద్దులు మీరారు. కరోనావేళ ఇదంతా సరికాదని ఆయనకు సమయమిచ్చాం. సీఐడీ అధికారు లు ఎంపీకి సంబంధించిన 45 వీడియోలు సేకరించి విచారణ చేపట్టారు. కులం, మతం ఆధారంగా సమాజంలో అలజడి సృష్టించేందుకు రఘురామ ప్రయత్నించారు. ఇవన్నీ రాజద్రోహం కిందికే వస్తాయి’’ అని దవే కోర్టుకు తెలిపారు. రఘురామకృష్ణరాజు ఎంపీ అని ముకుల్ రోహత్గీ పదేపదే చెబుతున్నారనీ, చట్టం అందరికీ ఒక్కటేనని దవే అన్నారు. (మిగతా 2లో...)


## కృష్ణపట్నం మందుపై వెంకయ్య ఆరా



నెల్లూరు, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనంగా మారిన కృష్ణపట్నం కరోనా ఆయుర్వేద మందుపై ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆరా తీశారు. నెల్లూరు జిల్లాకే చెందిన వెంకయ్య కృష్ణపట్నం పరిసర గ్రామాల్లోని తన సన్నిహితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వెంకయ్య కేంద్ర ఆయుష్ శాఖ ఇన్‌చార్జి మంత్రి కిరణ్ రిజిజు, ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ బలరాం భార్గవ్‌కు ఫోన్ చేశారు. కృష్ణపట్నం కరోనా ఆయుర్వేద మందుపై అధ్యయనం చేయాలని సూచించారు. (మిగతా 2లో..)

## నీలం సాహ్నిపై హైకోర్టు ఆగ్రహం

అమరావతి,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో పరిషత్ ఎన్నికలను రద్దు చేస్తూ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలని కూడా ఉదయం ఆదేశించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పును ఎస్ఈసీ తమకు కావాల్సినట్లుగా అన్వయించుకున్నారని ఆక్షేపించింది. “సుప్రీంకోర్టు తీర్పును అవగాహన చేసుకోవడంలో విఫలమయ్యారు. సుప్రీం తీర్పును ఇలా అన్వయించుకోవడం ఆమోద యోగ్యం కాదు. 4వారాల సమయం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పులో స్పష్టంగా ఉంది. ఆంగ్ల భాష తెలిసిన సామాన్యుడికీ సుప్రీంకోర్టు తీర్పు అర్థమవుతుంది. ప్రస్తుత ఎస్ఈసీ గతంలో సీఎస్‌గానూ పనిచేశారు. సుప్రీం కోర్టు తీర్పును సరిగా అర్థం చేసుకోకపోవడం ఆశ్చర్యం కలిగించింది. ఇలాంటప్పుడు ఎస్ఈసీగా ఆమె అర్హతపై ఆలోచించాల్సి వస్తుంది. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 1న నోటిఫికేషన్ ఇచ్చి 10న కౌంటింగ్ ఎలా చేస్తారు? ఎస్ఈసీ వైఖరి ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తి విరుద్ధంగా ఉంది’’ అంటూ న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.







## చిప్కో ఉద్యమనేత, పర్యావరణవేత్త సుందర్‌లాల్ బహుగుణ కన్నుమూత

న్యూఢిల్లీ,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: ప్రఖ్యాత పర్యావరణ వేత్త, చిప్కో ఉద్యమకారుడు సుందర్‌లాల్ బహుగుణ కన్నుమూశారు. కోవిడ్19 వ్యాధితో ఆయన ప్రాణాలు విడిచారు. ఆయన వయసు 94 ఏళ్లు. రిషికేశ్‌లోని ఎయిమ్స్‌లో ఆయన కోవిడ్ చికిత్స పొందారు. మధ్యాహ్నం 12.05 నిమిషాలకు బహుగుణ తుదిశ్వాస విడిచినట్లు ఎయిమ్స్ డైరక్టర్ రవికాంత్ తెలిపారు. కరోనా పాజిటివ్ తేలడంతో.. మే 8వ తేదీన ఆయన్ను హాస్పిటల్‌లో చేర్పించారు. గత రాత్రి ఆయన పరిస్థితి విషమించింది. ఆక్సిజన్ లెవల్ చాలా వరకు పడిపోయింది. ఇన్నాళ్లూ ఐసీయూలో ఆయన సీపీఏపీ థెరపీలో ఉన్నారు. ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ ప్రాంతంలో ఉన్న మరోడా ఆయన స్వగ్రామం. 1974లో ఆయన చిప్కో ఉద్యమాన్ని ప్రారంభించారు. చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. చాలా శాంతియుతంగా ఆయన ఆ ఉద్యమాన్ని సాగించారు. ఉత్తరాఖండ్‌లో నిర్మించిన తెహ్రీ డ్యామ్‌కు వ్యతిరేకంగా కూడా ఆయన పోరాటం చేశారు. పర్యావరణవేత్త సుందర్‌లాల్ బహుగుణ మృతిపట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. శతాబ్దాలుగా ప్రకృతితో సహజీవనం చేసే మన జీవిన విధానానికి బహుగుణ తార్కాణమని మోదీ అన్నారు. సుందర్‌లాల్ మృతి దేశానికి భారీ నష్టమని, తీరని లోటు అని అన్నారు. ఆయన మృదుస్వభావాన్ని ఎన్నటికీ మరవలేమన్నారు. బహుగుణ కుటుంబసభ్యులకు, ఆయన్ను ఇష్టపడేవారికి ప్రధాని మోదీ సానుభూతి వ్యక్తం చేశారు.

PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ఆక్సిజన్ కొరత లేకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు:మంత్రి కొడాలి నాని

గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి మే 21: రాష్ట్రంలో ఆక్సిజన్ కొరత లేకుండా సీఎం జగన్మోహనరెడ్డి శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. శుక్రవారం గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రిలో కోవిడ్ సెంటర్ కు 50 డీ-టైప్ ఆక్సిజన్ సిలిం డర్లను మంత్రి కొడాలి నాని సమ కూర్చారు. వీటిని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఇందిరాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ 20 ఆక్సిజన్ బెడ్స్ తో ప్రభుత్వాసుపత్రిలో కోవిడ్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం మరో 10 ఆక్సిజన్ బెడ్స్ ను పెంచామని, సోమవారం నుండి మరో 20 బెడ్స్ ను పెంచడం జరుగుతుందన్నారు. ఇటీవల కోవిడ్ పై టాస్క్ ఫోర్స్, మినిట్స్ సమావేశాన్ని నిర్వహించామని, ఈ సందర్భంగా కోవిడ్ సెంటర్ నిర్వహణపై సమీక్ష జరిపామన్నారు. కోవిడ్ చికిత్సకు సంబంధించి అవసరమైన వైద్యులు, సిబ్బందిని భర్తీ చేయనున్నామని తెలిపారు. కోవిడ్ కేంద్రంలో పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ప్రతిరోజూ రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కోవిడ్ కేంద్రంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ఆక్సిజన్ సరఫరా, కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేశామన్నారు. దీనిలో భాగంగా 50 డీ-టైప్ 7 క్యూబిక్ మీటర్ల ఫుల్ ఆక్సిజన్ సిలిండర్లను గుడివాడ ప్రభుత్వాసుపత్రిలోని కోవిడ్ కేంద్రానికి అందజేశానని చెప్పారు. ఇదిలా ఉండగా సీఎం జగన్మోహనరెడ్డికి ప్రాణం విలువ తెలుసు కాబట్టే ప్రాణం పోసే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో సమూల మార్పులు తీసుకువచ్చారన్నారు. కోవిడ్ మహమ్మారిని సమర్ధవంతంగా ఎదుర్కొంటూ వస్తున్నామన్నారు. కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చి ఉచితంగా వైద్యం అందిస్తున్నామన్నారు. బ్లాక్ ఫంగస్ చికిత్సను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు. జిల్లాల్లో ఆక్సిజన్ కొరత లేకుండా చూసేందుకు ఆక్సిజన్ మానిటరింగ్ సెల్స్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను ఆదుకునేందుకు రూ. 10 లక్షలు డిపాజిట్ చేసేందుకు సీఎం జగన్మోహనరెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆ పిల్లలకు



25 ఏళ్ళు వచ్చాక డిపాజిట్ మొత్తం తీసుకునే అవకాశం కల్పించారన్నారు. కోవిడ్ ఆసుపత్రులను ప్రభుత్వం బాధ్యతతో నిర్వహిస్తోందన్నారు. 649 ఆసుపత్రుల్లో దాదాపు 18,270 మంది స్పెషలిస్టు, వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు, ఇతర పారామెడికల్ సిబ్బందిని నియమించడం జరిగిందని చెప్పారు. కోవిడ్ నివారణ, నియంత్రణపై సీఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికపుడు సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూనే అన్నిరకాలుగా చర్యలు తీసుకోవడం వల్ల రాష్ట్రంలో కోవిడ్ మరణాల రేటు తక్కువగా ఉందని మంత్రి కొడాలి నాని చెప్పారు.

## ఆయుర్వేద మందు అధ్యయనానికి జగన్ ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. రోగులకు నాణ్యమైన సేవలు అందాలని సీఎం స్పష్టం చేశారు. ఆక్సిజన్ సేకరణ, సరఫరా, నిల్వలపై సీఎం సమీక్షించారు. 2 ఆక్సిజన్ ట్రైన్లు నడుస్తున్నాయని సీఎంకు అధికారులు వివరించారు. ఈ వారంలో మరో ఆక్సిజన్ ట్రైన్ కూడా ప్రారంభం అవుతుందని అధికారులు తెలిపారు. దీంతోపాటు భువనేశ్వర్‌కు ప్రతి రోజూ కూడా ట్యాంకర్లను ఎయిర్ లిఫ్ట్ చేస్తున్నామని అధికారులు వివరించారు. దేశంలో ఎక్కడ ఆక్సిజన్ కేటాయించినా డ్రా చేయగలుగుతున్నామని అధికారులు తెలిపారు. ఐఎస్ఓ ట్యాంకర్లను వినియోగించుకుని సమర్ధవంతంగా ఆక్సిజన్ సేకరించుకోగులుగుతున్నామని అధికారులు తెలిపారు. అలాగే ఆస్పత్రుల్లో ఆక్సిజన్ వినియోగంపై ఆడిట్ చేస్తున్నామని అధికారులు వివరించారు. ఎక్కడ వృథా అవుతున్నా అప్రమత్తం చేస్తున్నామని, వృథాను అరికట్టడంపై దృష్టిపెడుతున్నామన్న అధికారులు వివరించారు. ఆక్సిజన్ సేకరణ, సరఫరా, పంపిణీ, ఆస్పత్రుల్లో వినియోగం.. వీటన్నింటినీ కూడా పూర్తిగా కంప్యూటరైజ్ చేశామని అధికారులు తెలిపారు. 9 పీఎస్ఏ యూనిట్లను పునరుద్ధరించడం ద్వారా 52.75 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లభించిందని అధికారులు తెలిపారు. మరో 5 పీఎస్ఏ యూనిట్లను పునరుద్ధరించే పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. 12 నైట్రోజన్ యూనిట్లను కూడా మార్పు చేయడం ద్వారా మరో 11.41 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అదనంగా వస్తుందన్నారు. కొత్తగా నాలుగు కంపెనీలు ఆక్సిజన్ ఉత్పత్తికి ముందుకొస్తున్నాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న ఆస్పత్రులు, అలాగే రెమ్‌డెసివర్ లాంటి ఇంజక్షన్ల ఇషయంలో అక్రమాలకు పాల్పడ్డ ఆస్పత్రులపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇంటెలిజెన్స్ అధికారులు బుక్ చేసిన కేసులపై చర్యలుండాలని సీఎం అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, డీజీపీ గౌతమ్ సవాంగ్, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, కోవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఎంటీ కృష్ణబాబు, వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనేజ్‌మెంట్, వ్యాక్సినేషన్) ఎం.రవిచంద్ర, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్,104 కాల్ సెంటర్ ఇంఛార్జ్ ఎ.బాబు, ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ ఎ.మల్లికార్జున్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ వి.విజయరామరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ జువ్వాది సుబ్రమణ్యం, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి



రాజుపాలెం,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: రోజుకి కేసులు పెరుగుతున్న నేపథ్యంలో,కరోన వైరస్ నియంత్రణ కు ,మండలంలో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నట్లు తహశీల్దార్ నగేశ్ తెలిపారు.రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం లాక్ డౌన్ విధించింది అన్నారు.ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే వ్యాపారులు షాపులు తెరిచి వస్తువులు విక్రయాలు జరపాలన్నారు.గత రోజుల కిందటే ప్రజలకు పలు సూచనలు చేశామని,నేటి నుండి బార్బర్ షాపులు,బార్ షాపులు,రెస్టారెంట్లు,టి షాపులు పూర్తిస్థాయిలో మూసివేయాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఇష్టానుసారంగా షాపులు తెరిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలు కూడా మధ్యాహ్నం 12 గంటల తరువాత అనవసరంగా బయటకి రావద్దని,అత్యవసర పరిస్థితుల్లో మెడికల్ వరంగా రావాలన్నారు.అనవసరంగా వాహనాలపై రోడ్లపై చక్కర్లు కొడితే వాహనాలు సీజ్ చేస్తామని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు కరోనా వైరస్ నియంత్రణకు కృషి చేయలని కోరారు

## ఉపాధి కోల్పోయిన ఉపాధ్యాయులకు చేయూత



మాచర్ల, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: మాచర్ల పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ లాక్ డౌన్ కారణంగా పాఠశాలలు మునివేసిన విషయం మనకు తెలిసిందే. స్వామి వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి అధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల స్థానిక టౌన్ పోలిస్ స్టేషన్ లో ప్రైవేటు టీచర్స్ కి నిత్య అవసర సరుకులు, మరియు వారి పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్ఐ మెహన్ హాజరై స్వయంగా నిత్యావసర సరుకులు మరియు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజల ప్రభుత్వ వారు నిర్ణయించిన సమయంలో మాత్రమే తమ పనులను నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాస్క్ ధరించి, శానిటైజర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, సామాజిక దూరం పాటిస్తూ తమ పనులను నిర్వహించుకోవాలని, తెలిపారు. మన మాచర్ల పట్టణంలో స్వామి వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి సేవాలు మరువలేనివి అని కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా స్వయంగా అయిన ప్రజలు వద్దకు వెళ్లి అన్ని రకాల సహాయ సహకారాలు అందించటం ఎప్పటికీ మరువలేని విషయం అని అన్నారు.అదేవిధంగా బ్రహ్మం ఆరాధన మహోత్సవం సందర్భంగా ఆవులమంద గురవయ్య, తిరుపతయ్య, చెన్నయ్య,నాగబ్రాహ్మని, మరియు ముత్యాల పాపిరెడ్డి, ప్రేమిళ పెళ్లి రోజు సందర్భంగా నిత్య అన్నదానికి మరియు నిత్యావసర సరుకులకు సహాయం అందచేసినట్లు ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చింతలపూడి వేంకటేశ్వర రెడ్డి, మెట్టు రఘురామిరెడ్డి, గాజుల నరసింహారావు, షేక్ చిన్న లాల్ సాహెబ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురామకు సుప్రీం బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ అయినంత మాత్రాన ప్రజలను రెచ్చగొట్టేందుకు లైసెన్స్ ఇచ్చినట్లు కాదన్నారు. హైకోర్టు బెయిల్ కోసం కింది కోర్టుకు వెళ్లమని చెప్పిందని, ఎంపీ అయినంత మాత్రాన బైపాస్‌లో నేరుగా సుప్రీం కోర్టుకు ఎలా వస్తారు? అని దవే ప్రశ్నించారు. ఆర్మీ ఆస్పత్రి నివేదికపై తాము అభ్యంతరం చెప్పడం లేదని, అదే సమయంలో జీజీహెచ్ ఆస్పత్రి నివేదిక కూడా సరైనదేనని కోర్టుకు తెలిపారు. అలాగైతే ఎంపీ కాలికి ఫ్రాక్చర్ గురించి ఏం చెబుతారని ధర్మాసనం ప్రశ్నించింది. సమయం ఎక్కువగా లేదని ధర్మాసనం గుర్తు చేయగా.. రఘురామ ఆర్మీ ఆస్పత్రిలో ఉన్నందున విచారణను మంగళవారానికి వాయిదా వేయాలని దవే కోరారు. గుంటూరు జైలు నుంచి ఆర్మీ అంబులెన్స్‌లో ఆస్పత్రికి తీసుకెళ్తామంటే ఎంపీ నిరాకరించారనీ, తన కారులో వెళ్తూ అభివాదం చేశారనీ, ఆ సమయంలో కాలిగాయాలు చూపించారనీ చెప్పారు.అంతకుముందు రఘురామ తరఫున సీనియర్ న్యాయవాది రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. జగన్ బెయిల్ రద్దుకు పిటిషన్ వేశారన్న నెపంతోనే ఆయనపై కక్షపెంచుకున్నారని కోర్టుకు తెలిపారు. జగన్ ప్రతివాదిగా లేనందున దీనిలోకి ఆయన్ను లాగొద్దని ప్రభుత్వ తరఫు న్యాయవాది దవే అన్నారు. పిటిషనర్‌గా తాను చెప్పాలనుకున్నది తాను చెబుతానని రోహత్గీ సమాధానమిచ్చారు. ఈ క్రమంలో ఇద్దరు న్యాయవాదులు ఎందుకు తగవులాడుకుంటున్నారని ధర్మాసనం మందలించింది. బెయిల్ రాకుండా ఉండటం కోసమే రాజద్రోహం కేసు పెట్టారని రోహత్గీ ఆక్షేపించారు. అరెస్టు, మెజిస్ట్రేట్, హైకోర్టు విచారణ పరిణామాలను రోహత్గీ కోర్టుకు వివరించారు. అనంతరం ఆర్మీ ఆస్పత్రి వైద్య పరీక్షలను ఆయన ప్రస్తావించారు. కాలి బొటనవేలు పక్కన ఫ్రాక్చర్ అయ్యిందని వైద్యులు తెలిపారన్నారు. సీఐడీ అదుపులో ఉండగా ఎంపీని చిత్రహింసలు పెట్టిన విషయం నిజమేనని వైద్యనివేదికతో నిర్ధారణ అయ్యిందన్నారు. దీనిపై సీబీఐతో దర్యాప్తు చేయాలని కోరారు. సిట్టింగ్ ఎంపీకే ఇలా జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటని ముకుల్ రోహత్గీ ప్రశ్నించారు. కేదార్‌నాథ్ తీర్పులో రాజద్రోహం పెట్టే కారణాలు వివరించారు. కానీ, ఈ సందర్భంలో రాజద్రోహం పెట్టిన కారణం పూర్తిగా బోగస్ అని రోహత్గీ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లు తయారు చేయుటకు అనుమతి



నత్తెనపల్లి, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి నియోజకవర్గం, ముప్పాళ్ళ మండలంలోని గోల్లపాడు వద్ద గల సేఫ్ పేరెంటరల్స్ సంస్థను ఈరోజు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు గారు, సత్తెనపల్లి శాసన సభ్యులు అంబటి రాంబాబు గారు సందర్శించారు. సేఫ్ పేరెంటరల్స్ సంస్థలో 5లక్షల రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లను తయారు చేయుటకు రెండురోజుల క్రితం కేంద్రం అనుమతి ఇచ్చింది. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే లు కంపెనీని సందర్శించి, ఇంజెక్షన్ల తయారీ విధానాలు, తదితర అంశాలపై సిబ్బందితో చర్చించారు. ఈ కంపెనీకి అనుమతి లభించేలా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు గారు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఎంతో కృషి చేశారు. అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రసంగించారు.

## కోవిడ్ రోగులకు ఆరోగ్య శ్రీ లో వైద్యం అందించని హాస్పటల్స్ పై అధికారులు చర్యలు చేపట్టడం అభినందనీయం

**నవతరం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డా.గోదా రమేష్ కుమార్**



నరసరావుపేట,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ హాస్పటల్ గా అనుమతి పొంది నిరుపేదలకు ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందించని కార్పొరేట్ వైద్యశాలలపై అధికారులు చర్యలు చేపట్టడం అభినందనీయమని ఇలాగే నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో అన్ని కోవిడ్ అనుమతులు పొందిన హాస్పటల్స్ లో తనిఖీలు వేగవంతం చేసి కోవిడ్ రోగులకు ఆరోగ్య శ్రీలో వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న హాస్పటల్స్ పై చర్యలు చేపట్టాలని నవతరం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇన్ ఛార్జ్ డా.గోదా రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక నరసరావుపేటలోని నవతరం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలకు కరోనా వైద్యం ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా అందించాలని ప్రభుత్వం అధికారులచే ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టడం అభినందనీయమని ప్రభుత్వ హాస్పటల్స్ లో కరోనా రోగులకు ఆక్సిజన్ బెడ్లు ఖాళీ లేక కోవిడ్ అనుమతి పొందిన ప్రైవేట్ హాస్పటల్స్ లో చేరాలని వెళ్తే ఆరోగ్య శ్రీ బెడ్లు ఖాళీగా లేవని అడ్వాన్స్ లు లక్షల్లో చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని నోడల్ అధికారులు కూడా కోవిడ్ హాస్పటల్స్ యాజమాన్యాలతో కుమ్మక్కు అవకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆరోగ్య శ్రీ బెడ్ కావాలని నోడల్ ఆఫీసర్ ను బాధితులు ఫోన్ లో సంప్రదిస్తే ఖాళీ ఉంది రమ్మని తీరా హాస్పటల్ కు వచ్చేసరికి ఖాళీలేదని చెప్తున్నారని అంతేగాక ప్రభుత్వ యాప్ లో గమనిస్తే ఆరోగ్య శ్రీ బెడ్లు ఖాళీ చూపిస్తుంటే నోడల్ ఆఫీసర్లు బెడ్లు ఖాళీగా లేవని సమాధానమిస్తున్నారని యాప్ లో గమనించిన విషయం ప్రశ్నిస్తే అప్ డేట్ చేయలేదని బాధితులకు చెప్తున్నారని ఎంతోమంది నిరుపేదలు కోవిడ్ అనుమతి పొందిన ప్రైవేట్ హాస్పటల్స్ లో డబ్బులు కట్టి వైద్యం చేయించుకోలేక ఇళ్ళలోనే ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి నిరుపేదకు కరోనా వైద్యం ఉచితంగా అందాలని ప్రభుత్వ యంత్రాంగం అహర్నిశలు కష్టపడటం అభినందనీయమని కరోనా రోగుల పట్ల వైద్యులు మానవత్వంతో వ్యవహరిస్తేనే కొన్ని నిరుపేదల ప్రాణాలు కాపాడగలిగిన వారవుతారని తమశక్తి మేరకంటే అధికంగా కోవిడ్ రోగులకు వైద్యం అందిస్తున్న వైద్యులకు,సిబ్బందికి ప్రజలు రుణపడి ఉంటారని కోవిడ్ అనుమతులు పొందిన ప్రతి హాస్పటల్ కు ఆక్సిజన్ మరియు సంబంధిత ఇంజెక్షన్లు పంపిణీ చేయాలని దివ్యాంగులకు, వయోవృద్ధులకు ఇంటికెళ్ళి వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేసే విధంగా చర్యలు చేపట్టాలని రమేష్ కుమార్ ప్రభుత్వానికి తెలిపారులి

## కృష్ణపట్నం మందుపై వెంకయ్య ఆరా

(మొదటి పేజీ తరువాయి)

ఆయుర్వేద మందుపై అధ్యయనం ప్రారంభించి.. వీలైనంత త్వరాగా నివేదిక అందజేయాలని చెప్పినట్లు తెలుస్తోంది.మరోవైపు ఈ రోజు ఆయుర్వేద మందు పంపిణీ చేస్తారని చెప్పడంతో స్వయంగా స్థానిక ఎమ్మెల్యేనే చెప్పడంతో వేల సంఖ్యలో బాధితులు వచ్చారు. ఆయుర్వేద మందు వేసిన వెంటనే నయమవుతోందని బాధితులు చెబుతుండడంతో కరోనా బాధితులు వేలల్లో బారులుదీరారు. అయితే ఆయుర్వేద వైద్యుడు బొనిగి ఆనందయ్య అందిస్తున్న మందుకు శాస్త్రీయత లేకపోవడంతో ప్రభుత్వం పంపిణీని నిలిపివేసింది. ఆయుర్వేద మందుపై అధ్యయనం చేయాలని ఇప్పటికే సీఎం వైఎస్ జగన్ ఆదేశాలిచ్చారు.అందులో భాగంగా ఐసీఎంఆర్, ఆయుష్ టీమ్‌లు కృష్ణపట్నం చేరుకుని ఆనందయ్యతో చర్చించినట్లు తెలుస్తోంది. మందు తయారీకి వాడుతున్న మొక్కలు, పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. నమూనాలు ఐసీఎంఆర్ ల్యాబ్‌కి పంపిన తర్వాత రెండుమూడు రోజుల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే ఐసీఎంఆర్ పరీక్షలకు ఎన్ని రోజుల సమయం పడుతుంది? ఆయుష్ ఇంకా ఏమేం పరీక్షలు చేయాలి? వంటి అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఐసీఎంఆర్ నుంచి గ్రీన్‌సిగ్నల్ వస్తే మందు పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి.

## ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల రద్దు హర్షణీయం : రేఖగౌడ్



గోనెగండ్ల మే 21, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఏప్రిల్ నెలలో జరిగిన ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయం అని జనసేన పార్టీ రాష్ట్ర మహిళ సాధికారిక ఛైర్మెన్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ అన్నారు, ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది క్రితం నోటిఫికేషన్ జారీ చేసి కోవిడ్ పరిస్థితుల కారణంగా ఎన్నికలు నిలిపి వేస్తే తిరిగి అదే నోటిఫికేషన్ పై ఏడాది తరువాత జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికలు నిబంధనలను తుంగలోతొక్కి ఏప్రిల్ లో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని తలపెట్టినపుడే జనసేనపార్టీ తీవ్రంగా వ్యతిరేఖించిందని గుర్తుచేశారు, తాజాగా నోటిఫికేషన్ జారీ చేసి పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వాలని జనసేనపార్టీ డిమాండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ఎన్నికలను నిర్వహించడం జనసేనపార్టీ హైకోర్టును ఆశ్రయించడం చివరకు హైకోర్టు ఎన్నికలను రద్దు చేయాలని తీర్పు ఇవ్వడం ప్రజాస్వామ్య విజయం అని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం తగిన సమయంలో తాజా నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు,

## పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గా ఎండి.అహ్మద్ అలీ



పెనుగంచిప్రోలు,మే 21, ప్రజాపాలన ప్రతినిధి, : పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గా శ్రీ ఎండి.అహ్మద్ అలీ నియమించబడ్డారు, వీరికి మం డల అభివృద్ధి అధికారి బి.రాజు నియామక పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పంటరుణాలు రీషెడ్యూల్ వాయిదా వేయండి

**- బ్యాంకులకు కష్టమర్లే యమకింకరులు**

**- గౌతంబుద్ధ డెవలప్మెంట్ సొసైటీ డిమాండ్**

ఈ ఖరీఫ్ సంవత్సరానికి పంట రుణాలు రీషెడ్యూల్ కోసం అన్ని మండల, గ్రామీణ మరియు పట్టణ బ్యాంకుల ముందు రద్దీ విపరీతంగా ఉంటున్నది. రుణాలు రీ షెడ్యూలు కు ఆఖరి తేదీ మే నెల 30 వ తారీఖు కావడంతో బ్యాంకుల దగ్గర రద్దీ పెరిగిపోయింది. దీనికి తోడు బ్యాంకు పనిచేయు వేళలు కేవలం మూడు గంటలు ఉండడం, బ్యాంకుల ముందు ఉదయం ఆరుగంటల నుండి రైతులు బారులు తీసి ఉంటున్నారు. గ్రామాల నుండి నగరాలకు రవాణా స్థంభించడంతో సొంతవాహనాలల్లో బ్యాంకుల చుట్టూ ప్రదిక్షణ చేస్తున్నారు. ప్రతి బ్యాంకు 300 నుండి 500 మంది రైతుల ఋణాలు రీషెడ్యూలు చేయడానికి కనీసం పదిగంటలు సమయం పడుతుంది. కేవలం పదుల సంఖ్యలలో రైతులకు సేవలందిస్తున్నారు. ఇప్పటికే బ్యాంకు సిబ్బంది కరోనా బారిన పడి పదిమంది మృత్యువాత పడ్డారు. పంట రుణాలు రీషెడ్యూలు ఆగష్టు నెలవరకు పొడిగిస్తే మంచిది. ప్రభుత్వం మరియు జిల్లా అధికారులు సత్వరమే నిర్ణయం తీసుకుంటే కరోనా వ్యాప్తిని అరికట్టిన వారవుతారు. జిల్లా అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. అడుసు త్రొక్కనేల కాలు కడుగనేల, కావున సత్వరమే ప్రణాళికా బద్ధంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని గౌతమ బుద్ధ డెవెలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు, రైతు సంఘం నాయకులు బాయినేని నాగేంద్ర ప్రసాద్, దామోదర, గువ్వల రంగన్న తదితరులు డిమాండ్ చేశారు.

## కారంపూడి ఎస్ ఐ రవి కృష్ణ ను అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సైదారావు



కారంపూడి, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: కారంపూడి సబ్ఇన్స్పెక్టర్ గల్లా రవికృష్ణ ముందు చూపు చర్యలను కొనియాడిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు . ఈ సందర్భంగాభారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో కరోనా విజృంభిస్తున్న వేళ కారంపూడి మండలంలోని ప్రజలు కరోనా బారిన పడకుండా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేస్తూ లాక్ డౌన్ సక్రమంగా అమలు పరుస్తున్నారన్నార ని అన్నారు. కారంపూడి పట్టణానికి నిత్యావసర సరుకులు, పండ్లు, కూరగాయలు కోసం వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా కారంపూడి పట్టణంలోని చిరువ్యాపారస్తుల అందరితో మాట్లాడి పట్టణంలోని పలనాటి వీరుల దేవాలయం ప్రాంగణంలో భౌతిక దూరం పాటిస్తూ కూరగాయలు మరియు పండ్ల దుకాణాలను ఏర్పాటు చేయటాన్ని భారతీయ జనతాపార్టీ నరసరావుపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు కర్ణ అమర సైదారావు సబ్ ఇన్ స్పెక్టర్ గల్లా రవికృష్ణ ని వారి సిబ్బందిని అభినందించారు. లి

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసోలేషన్ సెంటర్

పెనుగంచిప్రోలు,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో కరోనా కేసులు ఎక్కువవు తున్నాయి,ఈ నేపథ్యంలో కొంతమంది గృహాలు చిన్న విగా ఉండటం వలన హోమ్ ఐసోలేషన్ కి ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన మాజీ ఎం.పి.పి ,వైసిపి నాయకులు గూడపాటి శ్రీనివాసరావు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసోలేషన్ సెంటర్ గామార్చడానికిఏర్పాటు చేస్తామన్నారు. అధి కారికంగా పరిశీలిస్తున్న ఎంపిడిఓ బి.రాజు మాట్లా డు తూ ఐసోలేషన్ లొ ఉండే వారికి అన్ని సౌకర్యాలు ఏ ర్పాటు చేసి అన్ని వసతులు కల్పిస్తామని,అన్నారు. ప్రత్యేక అధికారి గ్రామ సర్పంచ్ గూడపాటి లావణ్య, సొసైటీ అధ్యక్షుడు రవికుమార్ గుంటుపల్లి వాసు మరియు ఆశాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మేమున్నామంటూ.... మానవత్వం చాటుతున్న పాల్ హెల్పింగ్ హాండ్స్ బృందం







రేపల్లె,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: గత కొంత కాలంగా కరోనా విలయతాండవం చేస్తున్న సంగతి అందరకి తెలిసిందే కరోనా రోగం తో మరణించిన దేహాలను దహనం ,ఖననం చెయ్యటానికి ఎవ్వరు రాక ప్రజల నానా ఇబ్బంది పడుతుంటే కొంతమంది కుర్రాళ్ళు ధైర్యం చేసి మోపిదేవి సైనికులు అయిన ఆలా రాజ్ పాల్ ఆధ్వర్యంలో పాల్ హెల్పింగ్ హాండ్స్ అనే పేరుతో వారు సేవ చేస్తున్నారు, వారు సహాయం చేస్తున్నారే కాని పి. పి కిట్లు ,గ్లౌజ్లు ,మాస్క్ లు లాంటి రక్షణ కవచాలు లేకుండా సేవ చెయ్యాల్సి వస్తుందన్న విషయం తెలుసుకున్న రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు ఇలా తగు జాగ్రత్తలు లేకుండా ఆ దహన కార్యక్రమాలలో పాల్గొంటే ఈ కుర్రోళ్ళు కూడా లేని పోనీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రహించి వారికి కావాల్సిన పి.పి కిట్లు ,శానిటైజర్లు ,గ్లౌజ్లు ,మాస్క్ లు ఇతర ఇతర అవసరాల కు ఎంత ఖర్చైనా భరిస్తానని మానవత్వం తో మన నాయకులు మోపిదేవి వెంకటరమణరావు వారికి అభయం ఇచ్చారు. అందులో భాగం గా దాదాపు తన సొంత ఖర్చుతో 200 పి .పి కిట్లు, శానిటైజర్లు ,గ్లౌజ్లు మోపిదేవి సైనికులు కి అందచెయ్యటం జరిగింది . రేపల్లె పట్టణ కమిషనర్ రాజ్ పాల్ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ బృంద సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా రేపల్లె పట్టణ సర్కిల్ ఇంస్పెక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ రేపల్లె పట్టణ పరిసర ప్రాంతాలలో కరోన వ్యాధి తో చనిపోయిన మృతులను మానవతా దృక్పథంతో రాజపాల్ హెల్పింగ్ హాండ్స్ బృందము వారి సాంప్రదాయ ప్రకారము నిర్వహించడం అభినందనీయమని వారిని అభినందించారు. పాల్ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ బృంద సభ్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కరోనా రోగం తో మరణించిన దేహాలను దహనం ,ఖననం చెయ్యటానికి 6301806068 కు ఆలా రాజ్ పాల్ ఆధ్వర్యంలోని పాల్ హెల్పింగ్ హాండ్స్ సమాచారం అందించాలని బృంద సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ బృంద సభ్యులు ఆలా రాజ్ పాల్, ఆలీ, నితిన్, హరి, గోపి, అజయ్, నరేష్, మున్నా, సాయి, రవి తేజ పాల్గొన్నారు.

## అంకెల గారడిగా రాష్ట్ర బడ్జెట్- సిహెచ్.మణిలాల్



రేపల్లె,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: నిన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ 2.29.779 కోట్లతో ఆశాజనకంగా ఉన్నప్పటికీ వాస్తవ ఆదాయాలతో సంబంధం లేకుండా గత ఏడాది కంటే అదనంగా 28 వేల కోట్ల రూపాయలు పన్నులు వసూలు అవుతాయని, అదేవిధం గా వివిధ గ్రాంటలు ద్వారా 57 వేల కోట్ల రూపాయలు ఆదాయం అంచనా వేశారు.ఒక పక్క ఆర్థిక సంస్థలు ముందుకు రాకుండా వెనక్కి వెళుతుంటే అప్పుగా 50 వేల కోట్లు సేకరిస్తామని అంచనా వేశారు.ప్రభుత్వ అంచనాలు ప్రకారం ఆదాయాలు కనుక రాకపోతే ఈ బడ్జెట్ వాస్తవంగా అమలు చేయలేదని ఆ నేపథ్యంలో ప్రజల మీద పెద్ద ఎత్తున పన్నులు భారాలు వేస్తారని విమర్శించారు.ప్రజలు కోవిడ్ తో పోరుడుతుంటే ఈ సమయంలో కేవలం వ్యాక్సినేషన్ కోసం 500 కోట్లు కోవిడ్ పై పోరాటానికి 500 కోట్లు మొత్తంగా 1,000 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారు కానీ గత ఏడాది కోవిడ్ పై పోరాటానికి ముఖ్యమంత్రి మాటలనే 2000 కోట్లు ఖర్చు చేశామన్నారు కానీ ఇప్పుడు 1000 కోట్లు తగ్గిచటం మరియు ఒక పక్క ప్రాణాలు పోతున్న కుటంబాలు గురించి,ఆనారోగ్యాల పాలు అయినటువంటి రోగులకు,లాక్ డౌన్ వల్ల ఉపాధి కోల్పోయిన వారికి ఎటువంటి కేటాయింపులు లేవు. వ్యవసాయ బడ్జెట్ బాగుంది అని చెప్పుకొంటున్నారు కానీ రైతులు దగ్గర ప్రభుత్వం సేకరించిన ధాన్యానికి,మొక్క జొన్నలు ప్రభుత్వం డబ్బులు చెల్లిచటంలో నెలలు తరబడి జాప్యం జరుగుతుంది.దీనితో రైతులు దగ్గర పంటలు కొనే వ్యాపారస్తులు,దళారులు రైతులుని మోసం చేస్తున్నారని విమర్శించారు.మొత్తంగా నిధులు కేటాయింపులో సంక్షేమ పథకాల అమలు కోసం బడ్జెట్లో పెద్దఎత్తున కేటాయింపు జరిగింది కానీ ఆదాయాలు లేకపోతే సంక్షేమ పథకాలు అప్పులతో నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి మెరుగుపడటానికి కావాల్సిన పద్ధతుల్లో బడ్జెట్ లేదని మరియు ఉద్యోగస్తులకు ఇవ్వాల్సినటువంటి 11వ పిఆర్సికి,సిపిఎస్ రద్దుకు సంబంధించి గాని ఎక్కడ బడ్జెట్లో ఊసే లేదు,విభజన హామీలు గురించి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి బడ్జెట్లో కేటాయంపులు లేవు, ఆదాయాలుకి,వ్యయాలకి సంబంధం లేకుండా వాస్తవానికి చాలా దూరంగా ఉందని రాబోయే కాలంలో ఈ బడ్జెట్ అమలు అవాలి అంటే ప్రజలుపై పన్నులు,అప్పులు భారాలు తప్పవని విమర్శించారు.ఈ సమావేశంలో సీపీఎం ప్రజాసంఘాలు నేతలు జె. ధర్మరాజు,డి.శ్రీనివాసరావు,వి. మావో తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో అవినీతికి పాల్పడితే సహించేది లేదు:సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: జగ్గయ్యపేట పట్ట ణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న ఉద్యోగు లు, సిబ్బంది అవినీతికి పాల్పడితే ఎంతటివారైనా స హించేది లేదని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శా సనసభ్యులు సామినేని ఉదయభాను హెచ్చరించా రు. శుక్రవారం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆ కస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ ( బ్లడ్ బ్యాంక్ ) లో విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ కిషో ర్ కరోనా ర్యాపిడ్ టెస్టు కిట్లను అక్రమంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి బయటకు తీసుకుని వెళ్లి ఏపీ డ యాగ్నస్టిక్ సెంటర్ ను ఏర్పాటు చేసుకుని కరోనా టె స్టుల కోసం వచ్చే ప్రజల వద్ద నుండి రూ1500/- నుం డి రూ. 2000/- రూపాయలను వసూలు చేస్తున్నార ని వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. గురువారం ఏ పీ డయాగ్నస్టిక్ సెంటర్ లో పోలీసులు తనిఖీలు ని ర్వహించగా 25 ర్యాపిడ్ టెస్ట్ కిట్లను స్వాధీనం చేసు కున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు చేస్తున్న కరోనా ర్యాపిడ్ టెస్ట్ కిట్లు మరియు ఏపీ డ యాగ్నస్టిక్ సెంటర్ లో పోలీసులు స్వాధీనం చేసుకు న్న ర్యాపిడ్ టెస్ట్ కిట్లు ఒకటే అని తేలడంతో ప్రేమ్ కి షోర్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యా ధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా వైద్యాధికారులు చర్య లు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన కోసం వైద్యాధికారులు, కమిటీ సభ్యులతో సమీక్షించా రు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు వెంకటేశ్వ రరావు, ఇందిరా, శారదా, ప్రవీణ్ , ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కఠారి హరిబాబు, పఠాన్ అక్బర్ ఖాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు




జగ్గయ్యపేట, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి మహోత్సవం సందర్భంగా పట్ట ణంలో విజయవాడ రోడ్డులో వేంచేసియున్న శ్రీ సంతా న వేణు గోపాలస్వామి దేవస్థానంలో వాసవీ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన , 102 గోత్రములు వైశ్యుల పూజ, పాదరసం మహా శివలిం గమునకు బిల్వార్చన పూజ, మహా మృత్యుం జయ హోమం లోకకళ్యాణార్థం, కోవిడ్ మహమ్మారి నుంచి కాపాడాలని, శ్రీ వాసవి మాతను ప్రార్థిస్తూ, ఆమె అ నుగ్రహం కలగాలని నిర్వహించడం జరిగినది. దేవ స్థా నంఅర్చకులుశ్రీరంగం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలోకపుల్స్ క్లబ్ వ్యవస్థాపకులు కాకరపర్తిసోమేశ్వరరావు, జ్యోతి దంపతులు పై విశేషం కార్యక్రమాలు నిర్వహిం చారు. క్లబ్ అధ్యక్షుడు కొత్త కృష్ణా రావు, పద్మనాభుని కుటుంబ రావు, కాకరపర్తి జనార్ధనరావు, దివ్వెల పే రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధరల పట్టిక ఏర్పాటు చేయాలి:డిటి



పొన్నూరు, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: కిరాణా షాపుల్లో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని డిటి బి. ఓంకార్ ఆదేశించారు. పట్టణంలోని పలు కిరాణా షాపును శుక్రవారం ఆయన పరిశీలించారు . లాక్ డౌన్ నిబంధనలను తప్పనిసరిగా షాపుల యాజమాన్యాలు పాటించాలని సూచించారు. కొంతమంది ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు . అధిక ధరలకు సరుకులు విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి దుకాణదారుడు ధరల పట్టికను షాపుల ముందు వినియోగదారులకు తెలిసేలా ప్రదర్శించాలని అని అన్నారు. అమ్మిన ప్రతి వస్తువుకు బిల్లులు అందజేయాలని సూచించారు. ఆయన వెంట విఆర్వో క్రాంతి, సిబ్బంది ఉన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం


శనివారం 22, మే 2021

# విసుగూ వేసటా లేని 'మంచిరోజులు' వచ్చేనా?

గతఆగస్టులో జాతి మన?ఃస్థితి (మూడ్ ఆఫ్ ది నేషన్) తెలుసుకోవడానికి నిర్వహించిన ఒక ఒపీనియన్ పోల్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమితమైన ప్రజాదరణ ఉందని వెల్లడయింది. దీనిపై సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఒకరు మాకు ఫోన్ చేసి 'మీరు ఎందుకు ఈ తప్పుడు సర్వేలు నిర్వహిస్తారు? లాక్‌డౌన్, ఆర్థికమాంద్యం, వలసకార్మికుల విషాదాలు, జీవితాలు, జీవనాధారాల విధ్వంసం కన్పించడం లేదా? అయినా మీ పాత్రికేయ గణం ఇప్పటికీ మోదీ వ్యామోహంలో చిక్కుకుపోయి ఉన్నారు!' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుదీర్ఘ పాత్రికేయ వృత్తి జీవితానుభవాలతో, ఒపీనియన్ పోల్ ఫలితాల విషయమై రాజకీయవేత్తలతో ఎట్టి పరిస్థితులలోను వాదోపవాదాలు చేయకూడదనే పాఠాన్ని నేర్చుకుని ఉన్నాను కనుక ఆ కాంగ్రెస్ నేత ఆక్షేపణకు మౌనంగా ఉండిపోయాను. కొన్ని నెలల అనంతరం బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ స్వల్ప మెజారిటీతో విజయాన్ని కైవసం చేసుకున్నప్పుడు ఆ కాంగ్రెస్ నేత మాకు మళ్ళీ ఫోన్ చేశారు. 'లాక్‌డౌన్ సైతం ఓటర్ల తీరుతెన్నులను ప్రభావితం చేయలేకపోయిందని' ఆయన మెల్లగా గొణిగారు. కాంగ్రెస్ నేత స్వరంలో ఒక తత్తరపాటు స్పష్టంగా ధ్వనించింది. 2019 సార్వత్రిక ఎన్నికల ముందు బీజేపీ సామాజిక మాధ్యమాల విభాగం 'ఆయేగా తో మోదీ హి!' (మోదీ మాత్రమే వస్తారు) అనే నినాదంతో ఒక ప్రచారోద్యమాన్ని నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అజేయుడు అనే భావనను ఓటర్ల మనస్సులో సృష్టించి, ఎన్నికల ఫలితం అనివార్యంగా మోదీకే అనుకూలంగా ఉంటుందనే నమ్మకాన్ని పాదుకొల్పే లక్ష్యంతో ఆ ప్రచారోద్యమాన్ని నిర్వహించారు. ఏదైతేనేం, గత ఏడు సంవత్సరాలుగా భారత రాజకీయాలలో నరేంద్ర మోదీ ఒక మహామేరువులా వెలుగొందారు. ఆ సర్వోత్కృష్ట నాయకుని పట్ల వ్యక్తమైన ఆరాధానాభావం ఆయన పరివేష్టితులను వామనులుగా మార్చివేసింది. ఈ పరిణామాన్నే నేను ఒకప్పుడు భారత రాజకీయాలలో '%ు×వీూ%' (%ఉప్ప్రవతీవ ఱం ఎశీసఱ శీఅశ్రీ్వ%) అంశంగా అభివర్ణించాను. అవును, ఆయన చాలా ప్రభావశక్తిగల నాయకుడు. ఆయన చెయ్యమన్నది అంఖ్యాకులు చేసితీరతారు. చప్పట్లు కొట్టమంటే కొడతారుబీ దీపాలు వెలిగించమంటే వెలిగిస్తారు! అంతేనా? ఆయన కోరితే నిస్సంకోచంగా తమ జేబులోని డబ్బును తీసి ఇచ్చే వారెందరో! ఆయన కేవలం మరొక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఒక మతపెద్ద లాంటివాడుబీ దైవసమానుడు. మద్దతుదారులు మూఢభక్తితో ఆరాధించే అసాధారణ అసాధ్యుడు. గమనించారా, నేను ఇక్కడ ఆలోచనాపూర్వకంగానే భూతకాలాన్ని ఉపయోగిస్తున్నాను. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఈనెల 26వ తేదీన ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకోనున్నారు. ఒహో! ఏవీ ఆ తొలినాటి వెలుగులు? అవి మసకబారి పోతున్నాయి మరి. ఏడేళ్ళ పాలనపై పోటెత్తిన విసుగు అనండి లేదా ఒక సంవత్సర కాలంగా సతమతం చేస్తున్న వైరస్ కానివ్వండి, కారణమేదైనా ఒకటి మాత్రం వాస్తవం. తొమ్మిది నెలల క్రితం సైతం ఆయనలో ఉట్టిపడిన అమోఘ ఆకర్షణ శక్తి ఇప్పుడు పూర్తిగా కన్పించడం లేదు. ఇప్పటికీ ఆయనే నెంబర్ 1 నాయకుడు. అయితే అంతకంతకూ అభానుపాలవుతూ మానవమాత్రుడుగా కనిపిస్తున్నారు. ఏడాది క్రితం టెలివిజన్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి మోదీ వెలువరించిన ప్రసంగాన్ని గుర్తుచేసుకోండి. సర్వ శక్తిమంతుడైన ఒక సుప్రీం కమాండర్ ఆజ్ఞలా అది ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది. అనంఖ్యాక భారతీయులు కొవిడ్%--%19పై 'మహా-భారత్' యుద్ధాన్ని ప్రకటించేందుకు అది పురిగొల్పలేదా? మరి ఇప్పుడో? ప్రజల మధ్య ఆయన ఎక్కువగా కన్పించడం లేదు. అసలు ప్రజలతో సంభాషించడమే లేదు. సువిశాల భారతావనిని సంక్షుభిత పరుస్తున్న అనూహ్య విషాదం కలిగించిన వ్యాకులత, అనిశ్చితిని ఆయన మౌనం బయటపెట్టింది. ఏడాది క్రితం 'త్యాగం' చేసి, లాక్‌డౌన్ లోకి వెళ్ళమని జాతిని ఆదేశించడం ద్వారా దేశ ప్రజల విధేయతను ప్రధానమంత్రి డిమాండ్ చేసి, పొందగలిగారు. అయితే ఇప్పుడు ఆయన చేస్తున్న హెచ్చరికలలో చిత్తశుద్ధి కొరవడినట్టుగా కనిపిస్తోంది. ఓట్ల కోసం కొవిడ్ నిబంధనలను నాయకులే పూర్తిగా ఉల్లంఘించినప్పుడు, వాక్సిన్ విధానం రూపకల్పనలో అసమర్థత, అశక్తత చూపినప్పుడు ప్రజలు వారి మాటను ఎందుకు పాటించాలి? వినయ విధేయతలతో వారి ఆజ్ఞలను ఎందుకు అనుసరించాలి? మన ప్రధానమంత్రులకు సంబంధించి ఏడు సంవత్సరాల పాలన అనేది ఒక ఆసక్తికరమైన విశేషం. 14వ ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోదీ ఏడు సంవత్సరాల పాలనను పూర్తిచేసుకునే నాలుగో ప్రధానమంత్రిగా చరిత్ర ప్రసిద్ధుడు అవనున్నారు. తొలి ప్రధాని జవహర్ లాల్ ఈ దేశ ప్రజల ఆదరాభిమానాలను అనంతంగా పొందిన ఆదర్శ నాయకుడు. అయితే ఆయన రాజకీయ వైభవం, దేశ ప్రథమ సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించిన ఏడు సంవత్సరాల అనంతరం, 1959లో మొదటిసారి మసకబారింది. కేరళలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడం, చైనాతో సరిహద్దు వివాదం నెహ్రూ ప్రతిష్ఠను గణనీయంగా దెబ్బతీశాయి. 1962లో చైనాతో యుద్ధంలో భారత్ అవమానకరమైన పరాజయం నెహ్రూ చరిత్రకు ఒక తీరని కళంకంగా మిగిలిపోయింది. ఆయన కుమార్తె ఇందిరాగాంధీ నాయకత్వానికి, ప్రధానమంత్రి పదవి చేపట్టిన ఏడు సంవత్సరాలకు ధరల పెరుగుదల, తడబడుతున్న దేశ ఆర్థికం, తీవ్రమవుతున్న రాజకీయ సంక్షోభం పెనుసవాళ్లు విసిరాయి. వాటిని ఎదుర్కొనే క్రమంలో ఆమె చేసిన తప్పులు 1975లో అత్యవసర పరిస్థితి విధింపునకు దారితీశాయి. ఆ 'చీకటి రోజులు' ఆమె చరిత్రలో మాయనిమచ్చగా మిగిలిపోయాయి. డాక్టర్ మన్మోహన్‌సింగ్ సైతం, 'యాదృచ్ఛిక' ప్రధానమంత్రి అయిన ఏడు సంవత్సరాల అనంతరం (2011లో) అవినీతి నిర్మూలన లక్ష్యంతో ప్రజ్వరిల్లిన అన్నా హజారే ఉద్యమం తాకిడితో అంతిమంగా పరాజితుడయ్యారు. మోదీ ఇప్పుడు ఒక కొత్త చారిత్రక మలుపులో ఉన్నారు. దేశ ప్రజలకు 'అచ్ఛేదిన్' (మంచి రోజులు) సాధిస్తాననే హామీతో అధికారానికి వచ్చిన ఏడు సంవత్సరాలకు ఆయన ఒక తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. సంప్రదాయ సామాజిక ఆధిపత్యాలకు, నవీన రాజకీయ, ఆర్థిక ప్రాబల్యాలకు వ్యతిరేకంగా పోరాడే జనప్రియ నేతగా ఆయన తొలుత ప్రజల దృష్టిని విశేషంగా ఆకట్టుకున్నారు. అతి సామాన్య మూలాల నుంచి ప్రభవించి, మతనిష్ఠను జాతీయవాద అభినివేశంతో మేళవించిన ఉదాత్తుడిగా పేరు పొందారు. అవినీతి నిర్మూలనకు కంకణం కట్టుకున్న ధర్మ యోధుడుగా, అభివృద్ధిసాధకుడుగా విశాల భారతావనిని విశేషంగా ఆకట్టుకున్నారు. ఏడు సంవత్సరాల పాటు ఈ కీర్తిప్రతిష్ఠలను అత్యంత నేర్పుతో కాపాడుకున్నారు. ఎటువంటి నిందలకు ఆస్కారం లేకుండా వెలుగొందారు. ప్రధానమంత్రి వ్యక్తిత్వాన్ని సంరక్షించిన ఈ ప్రకాశమాన మేలి ముసుగును కొవిడ్-19 అల ప్రప్రథమంగా తొలగించివేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్ల దేశప్రజల్లో సౌహార్ద్రభావం ఇప్పటికీ అపారంగా ఉన్నది. మోదీ యుగం అర్ధాంతరంగా ముగియనున్నదనే భావానికి ఎవరైనా వస్తే అది అవివేకమే అవుతుంది. అలా విశ్వసించడమంటే, గత ఆగస్టులో ఒపీనియన్ పోల్‌లో మోదీకి వ్యక్తమయిన మద్దతును ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకుడిలా తప్పు చేయడమే అవుతుంది. అంతిమంగా మోదీ ఆకర్షణ శక్తి మన్నిక అనేది చాలవరకు ప్రతిపక్షాల అనైక్యత మీద కూడా ఆధారపడి ఉంది. కొవిడ్‌పై యుద్ధంలో వలే, ప్రజాజీవితంలో నిర్లక్ష్యం, అలసత్వం చూపడమనేది ఒక ప్రమాదకర వైఖరి అవుతుంది. రాబోయే సంవత్సరం (2022) ఒక విధంగా నిర్ణయాత్మకమైనది. ఒక ఏడాదిలోగా శాసనసభ ఎన్నికలు జరగనున్న ప్రతి రాష్ట్రంలోనూ కొవిడ్ నీడ సువిశాలంగా పరచుకుని ఉంటుంది. మరీ ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో కొవిడ్ నీడ మరింత విస్తృతంగా, స్పష్టంగా కన్పిస్తోంది. ఇటీవలి సంవత్సరాలలో భారత రాజకీయాలలో నరేంద్ర మోదీ, భారతీయ జనతాపార్టీ ప్రాబల్య ప్రాభవాలకు ఆ రాష్ట్రమే కీలకం కదా. 2014లో వారణాసి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని నిర్ణయం తీసుకోవడం ద్వారా నరేంద్ర మోదీ మొట్టమొదటిసారి తనను తాను జాతీయ నాయకుడిగా సుప్రతిష్ఠీకరించుకున్నారు. 'ముఝే తో మా గంగా నే బులాయ హై' (గంగా మాత నన్ను పిలిచింది) అని స్వయంగా చెప్పుకోవడం ద్వారా మోదీ తన నాయకత్వాన్ని సమున్నతం చేసుకున్నారు. అవును, మోదీని గంగమ్మే ఆహ్వానించింది. అయితే ఇప్పుడు ఆ పవిత్ర ప్రవాహినిలో మృతశరీరాలు తేలియాడుతున్నాయి. గంగలో స్నానించి అవి నదీతీరానికి కొట్టుకు వస్తున్నాయి. వారణాసిలోని స్నానఘట్టాలలోనూ, ఉత్తరప్రదేశ్‌లోని ఇతర పట్టణాలు, నగరాలలోనూ గంగా తీరాన అవి పోగుపడుతున్నాయి. దిక్కులేని ఆ మృత దేహాల నుంచి వెలువడుతున్న దుర్వాసన కుళ్ళిపోయిన ఒక రాజకీయ వ్యవస్థను గుర్తుచేస్తోంది. దేశ ప్రజలకు అపారంగా వాగ్దానాలను వర్షిస్తూ వాస్తవంగా ఒకటో రెండో హామీలు మాత్రమే, అదీ అరకొరగా నెరవేరుస్తున్న రాజకీయ వ్యవస్థ ఎంతకాలం గుబాళిస్తుంది? ఈ యథార్థాన్ని దృష్టిలో ఉంచుకొని పౌర జీవితపు కఠోర వాస్తవాలను నిరాకరించే అలవాటునుంచి నరేంద్ర మోదీ బయటపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిజాలను నిజాలుగా ధైర్యంతో అంగీకరించి తీరాలి. తన ఏడేళ్ళ పాలనలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవాలి. అవి మహోగ్రమైన రాజకీయ అంటువ్యాధిగా పరిణమించి ప్రభుత్వాన్ని వెంటిలేటర్ పైకి తీసుకు వెళ్ళక ముందే మోదీ మేల్కొని ఒక కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలి.

# 'సాంకేతికత'కు చెరగని చిరునామా

రాజకీయాలను వ్యాపకంగా మలుచుకోవాలని రాజీవ్ గాంధీ ఎన్నడూ అనుకోలేదు. వాటిపై ఆసక్తి కూడా లేదాయనకు. పుస్తక పఠనం, మరీ ముఖ్యంగా సైన్స్, ఇంజనీరింగ్ గ్రంథాలు ఆయనకు ఇష్టం. సంగీతం, ఫోటోగ్రఫీపై ఎనలేని మక్కువ. దేశ తొలి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ పదవి చేపట్టినప్పటికి రాజీవ్‌గాంధీకి మూడేళ్ళు. తండ్రి ఫిరోజ్ గాంధీ, తల్లి ఇందిరా గాంధీ నాయకత్వ పటిమను ప్రత్యక్షంగా చూసిన అనుభవం ఆయనది. రాజీవ్‌గాంధీకి చిన్నతనం నుంచే విమాన ప్రయాణం మీద ప్రీతి. లండన్‌లో ఉన్నత చదువులు పూర్తి చేసుకొని భారత్ వచ్చిన తరువాత కమర్షియల్ పైలట్‌గా ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో జీవితం ప్రారంభించారు. చుట్టూ రాజకీయ కోలాహలం ఉన్నా, తల్లి నివాసంలోనే తానూ ఉన్నా రాజీవ్ అవేమి పట్టించుకోకుండా పైలట్ వృత్తిలోనే నిమగ్నమైనారు. ఆ వృత్తిలో ప్రశాంతంగా ఉండగా, 1980లో సోదరుడు సంజయ్ గాంధీ విమానప్రమాదంలో మరణించడంతో, అప్పటివరకు ఇందిరాగాంధీకి చేదోడువాదోడుగా ఉన్న సంజయ్ స్థానాన్ని భర్తీ చేయవలసిందిగా, రాజకీయాల్లోకి రావలసిందిగా రాజీవ్‌పై ఒత్తిడి పెరిగింది. మొదట్లో కాదన్నా, తరువాత తలొగ్గక తప్పలేదు. అమేథీ నియోజవర్గానికి జరిగిన ఉపఎన్నికలో విజయం సాధించడం ద్వారా రాజకీయప్రవేశం జరిగింది. 1982 నవంబర్‌లో భారతదేశం ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇచ్చినప్పుడు భారీ మౌలిక సదుపాయాల కల్పన కార్యక్రమాలన్నీ రాజీవ్ విజయవంతంగా పూర్తిచేశారు. అదేసమయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే ప్రక్రియను భుజస్కంధాలపై వేసుకున్నారు. ఇందిరాగాంధీ దారుణహత్యకు గురికావడంతో, దేశం యావత్తు శోకసంద్రంలో మునిగిన తరుణంలో పార్టీ సభ్యుల కోరికపై, ప్రజాభీష్టం మేరకు నలభైయేళ్ళ వయసులో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు రాజీవ్. ప్రపంచంలోనే అతి పిన్న వయస్కులైన ప్రభుత్వాధినేతల్లో రాజీవ్‌గాంధీ ఒకరు. వెనువెంటనే లోక్‌సభ ఎన్నికలకు ఆదేశించి, నెలరోజుల ప్రచారంలో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాల్లో అలుపు, అలసట లేకుండా ప్రయాణించారు. 250 సభల్లో ప్రసంగించి, కోట్లాది మందిని కలిశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించింది. అప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లో కంటే రాజీవ్ సారథ్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ ఓట్ల శాతాన్నీ, 401 లోక్‌సభ స్థానాలనూ సాధించింది. రాజీవ్ ఆధునిక భావాలున్న నాయకుడు. అత్యాధునిక సాంకేతికత పట్ల ఆయనకు మక్కువ ఎక్కువ. దేశ ప్రధానిగా పలు సంస్కరణలు చేపట్టి దేశం దశ -దిశ మార్చిన ఘనత ఆయనది. దేశంలో ఐటీ, టెలికాం రంగాల అభివృద్ధికి పునాదులు వేసిన నాయకుడు ఆయన. అత్యాధునిక టెలికమ్యూనికేషన్ టెక్నాలజీని అభివృద్ధి చేయడానికీ, దేశ టెలీ నెట్‌వర్క్ అవసరాలు తీర్చడానికి 1984లో సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి-డాట్) స్థాపించారు. ఈ సి-డాట్ దేశంలోని పట్టణాలు, గ్రామాల కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. పబ్లిక్ కాల్ ఆఫీస్ (పి.సి.ఓ)లు



గ్రామీణ ప్రాంతాలను బయట ప్రపంచంతో అనుసంధానించి గ్రామాల్లో వినూత్నమార్పులకు బీజం వేశాయి. 1986లో మహానగర్ టెలిఫోన్ నిగం లిమిటెడ్‌ని స్థాపించారు రాజీవ్. ఇది దేశ టెలిఫోన్ నెట్‌వర్క్ వ్యాప్తికి దోహదపడింది. నీరు, అక్షరాస్యత, రోగనిరోధకత, పాలు, చమురు, విత్తనాలకు సంబంధించి ఆరు టెక్నాలజీ మిషన్లను రాజీవ్ దేశానికి అంకితం చేశారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, దాని అనుబంధ రంగాల్లో కంప్యూటరీకరణను ప్రోత్సహించారు. రైల్వే, విమానయానం, రక్షణ వంటి రంగాలు ఆధునికీకరణకు నోచుకున్నాయి. యువత రాజకీయాల్లోకి రావాలని పరితపించిన రాజీవ్, ఆ దిశగా రాజ్యాంగ సవరణ చేసి, ఓటుహక్కు వయస్సును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు. తద్వారా యువత స్వయంగా ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీచేయడానికీ, యువకులను నేతలుగా ఎన్నుకోవడానికీ వీలు కల్పించారు. ప్రజాస్వామ్యాన్ని గ్రామస్థాయికి తీసుకువెళ్లడానికి వీలుగా పంచాయతీ రాజ్ వ్యవస్థకు పునాది వేశారు. 1992లో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీరాజ్ ఏర్పాటైంది. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా కార్యక్రమాలను ఆధునికీకరించటానికీ, విస్తరించటానికి నేషనల్ పాలసీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రకటించారు. దీనిద్వారా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రతిభావంతుల్లో అత్యుతమైన వారిని వెలికితెచ్చారు రాజీవ్. ఈ పాఠశాలలు 6 నుండి 12వ తరగతి వరకు గ్రామీణ ప్రజలకు ఉచిత నివాస విద్యను అందిస్తున్నాయి. పలు విప్లవాత్మకమైన చర్యలు, నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపి, ప్రపంచపటంలో నిలిపిన మహనీయుడు రాజీవ్. ఎన్నికల ప్రచారంలో భాగంగా, విశాఖపట్నం నుండి తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లో అడుగుపెట్టి, తనచుట్టూచేరిన వారిని ఆత్మీయంగా పలుకరిస్తున్న తరుణంలో, బాంబుపేలుడులో కన్నుమూశారు ఆయన. 1991 మే 21న దేశం యావత్తూ దుఃఖసాగరంలో మునిగిపోయింది. ఈ సమాజంపైనా, రాజకీయాలలోనూ తనదైన చెరగని ముద్ర వేసిన భారతరత్నం రాజీవ్.

# భాగవత్ వ్యాఖ్యలు

ఆర్ఎస్ఎస్ అధినాయకుడు మోహన్ భాగవత్ ఇటీవల ఒక ప్రసంగ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ప్రభుత్వం, అధికార యంత్రాంగం, ప్రజలు అందరూ అలక్ష్యంగా ఉండడం వల్లనే ప్రస్తుత కొవిడ్ సంక్షోభం ఏర్పడిందని ఆయన అన్నారు. ఈ సమయంలో అందరూ ఐక్యంగా ఉండి పరిస్థితిని ఎదుర్కొనాలని, ఒకరినొకరు నిందించుకోవడం వల్ల ప్రయోజనం లేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్ అధినేత తమ కనుసన్నలలో నడిచే ప్రభుత్వం మీదనే అసంతృప్తిని వ్యక్తం చేశారని, దీనికి రాజకీయ పర్యవసానాలుంటాయని సహజంగానే రకరకాల విశ్లేషణలు మొదలయ్యాయి. ఆ వ్యాఖ్యల ద్వారా భాగవత్ సంఘ్ పరివార్ అసంతృప్తిని రాజకీయ నాయకత్వానికి తెలియజేస్తున్నారా? లేక, నిష్పాక్షిక విమర్శ చేయడం ద్వారా తమను కేంద్రప్రభుత్వం మంచిచెడ్డల నుంచి ఎడం జరుపుకుంటున్నారా? ఇటీవల బెంగాల్ లోనూ, దక్షిణాదిలోనూ ఎదురయిన అపజయం, జాతీయంగా అంతర్జాతీయంగా నరేంద్రమోదీ ప్రభుత్వం పై పెరుగుతున్న విమర్శల వల్ల కూడా భాగవత్ చేసింది యథాలాపపువ్యాఖ్యలు కావు అనే అభిప్రాయం ఏర్పడింది. భారతీయ జనతాపార్టీకి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు ఉన్న సంబంధం విచిత్రమైనది. ఒక రాజకీయపార్టీ, ఒక సైద్ధాంతిక సంస్థల ద్వంద్వం ఈ తరహాలో ప్రపంచంలో ఎక్కడా లేదనుకోవచ్చు. కమ్యూనిస్టు పార్టీలకు అనేక ప్రజాసంస్థలు, వేదికలు, మేధావి బృందాలు వెన్నుదన్నుగా ఉంటాయి. కానీ, రాజకీయ విభాగానిదే ప్రాథమ్యం. పార్టీకి వెనుక చాలా ఉండవచ్చు, ముందు ఎవరూ ఉండరు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లో ఎవరు ముందు, ఎవరు వెనుక? బిజెపికి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థా? లేక, ఆర్ఎస్ఎస్‌కు బిజెపి రాజకీయ విభాగమా? ఈ విషయాలను చర్చించేటప్పుడు గమనించవలసిన కొన్ని అంశాలున్నాయి. ఆర్ఎస్ఎస్ అనే సంస్థ, దాని పనితీరు, వ్యూహరచన మొదలైన విషయాలలో కొంత నిగూఢత ఉన్నది. పూర్తి పారదర్శకత లేకపోవడం వల్ల కొంత మార్మికత కూడా నెలకొని ఉన్నది. ఆర్ఎస్ఎస్ లక్ష్యాలు ఒక రాజకీయపార్టీకి సాధారణంగా ఉండే లక్ష్యాల కంటె మించినవని తెలుసును. ఆ లక్ష్యాల సాధనకు ఒక రాజకీయపక్షం నిబద్ధంగా ఉండడం అవసరమే అయినప్పటికీ, ఇతర పక్షాలను కూడా తమ సిద్ధాంత పరిధిలోకి తెచ్చి లక్ష్యాన్ని శీఘ్రతరం చేయడానికి ఆ సంస్థ పనిచేస్తుంది. ఒకనాడు భారతీయ జనసంఘ్‌ను కానీ, ఇప్పుడు భారతీయ జనతాపార్టీని కానీ ఆర్ ఎస్ఎస్ నియంత్రిస్తుందని, ఆర్ఎస్ఎస్ ఆమోదం సమృద్ధిగా ఉండడం రాజకీయపార్టీ నాయకత్వానికి అవసరమని ప్రజలలో ఒక అభిప్రాయం బలంగా ఉన్నది. తనను తాను సాంస్కృతిక సామాజిక సంస్థగా చెప్పుకునే ఆర్ఎస్ఎస్ తన రాజకీయ విభాగంగా పరిగణించే బిజెపికి ఎంత స్వయంప్రతిపత్తి ఇస్తుందనేది ఒక ఆసక్తికరమైన ప్రశ్న. 1977 జనతాప్రయోగం, 1989 నేషనల్ ఫ్రంట్‌కు మద్దతు చెప్పిన సందర్భం, 1999 నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) మొదటి దఫా ప్రభుత్వం- ఈ సమయాల్లో భారతీయ జనతాపార్టీ లేదా జనసంఘ్, కూటమి ప్రయోజనాలకు లోబడి వ్యవహరించవలసిన అగత్యంలో ఉండింది. భాగస్వామ్యపార్టీల నుంచి వచ్చే ఒత్తిడులు, ఆర్ఎస్ఎస్ ఒత్తిడులను పూర్వపక్షం చేసేవి. ప్రభుత్వం కొనసాగడం ముఖ్యమైన సందర్భాలలో సంఘ్ పరివార్ తాము కీలకంగా పరిగణించే అనేక అంశాలను వాయిదా వేయడానికి సిద్ధపడింది. 2014లో నరేంద్రమోదీ నాయకత్వాన బిజెపి కేంద్రంలో సాధించిన విజయం అసాధారణమైనది. నామమాత్రంగా దాన్నికూడా ఎన్‌డిఎ%--%-2 ప్రభుత్వం అన్నారు కానీ, భాగస్వామ్య పక్షాలను ఖాతరు చేయనక్కర లేని ఘనమైన మెజారిటీతో మోదీ ఉన్నారు. ఆ తరువాత 2019 విజయం కూడా గొప్పదే. ఈ రెండు విజయాలు నరేంద్రమోదీని ఒక ప్రత్యేక శక్తిగా మలచాయి. కూటమి భాగస్వామ్యపక్షాలు ఏ ఒత్తిడులూ పెట్టలేనంత బలహీనంగా ఉన్నప్పటికీ, పరిపాలనా అవసరాలు, వ్యక్తిగత ప్రతిష్ఠను నిలుపుకోవడానికి పెంపొందించుకోవడానికి అనుసరించే మార్గాలు- కొన్ని పరిమితులను పెడతాయి. తిరుగులేని ఆధిక్యం అన్నది ప్రజాస్వామికమయిన ఒత్తిడులను కూడా సహించలేనంత అతిశయాన్ని ఇస్తుంది. ఆర్ఎస్ఎస్ అండదండలతోనే ఈ స్థాయికి ఎదిగినప్పటికీ, ఇకపై ఆ మద్దతు లేకుండా కూడా నిలబడగలననే వాస్తవం తెలిసివచ్చి, సంబంధాలలో ఉద్రిక్తత ఏర్పడుతుంది. అత్యంత బలశాలి ప్రభుత్వానికి ప్రతిపక్షం నుంచి ఎటువంటి నిరసనా వ్యక్తం కానటువంటి దశలో లోపలి నుంచే చిచ్చు పుట్టడం సహజం. అందులో భాగంగా, నేనా, నువ్వా- ఏది ప్రాథమికమైనది అన్న చర్చ కూడా మొదలవుతుంది. తల్లి సంస్థ, బిడ్డ సంస్థ సంబంధాలు ఏమిటో వారిని తేల్చుకోనివ్వవచ్చు. కానీ, ఇప్పుడు నరేంద్రమోదీకి, ఆయన ప్రభుత్వానికీ అప్రదిష్ఠ కలిగించిన అంశాలు ఆర్ఎస్ఎస్ మద్దతు సంపూర్తిగా ఉన్న సమయంలో రూపొందినవే. మోదీ వ్యక్తిపూజకు, అసాధారణ అధికార కేంద్రంగా ఆయన రూపొందడానికి సహకరించింది మాతృసంస్థయే. తాను నిలబెట్టిన వ్యక్తి, తన నిర్దేశాలను అమలుపరచే క్రమంలో, ప్రతిష్ఠ కోల్పోయేసరికి అతన్ని 'వేడి బంగాళాదుంప' లాగా జారవిడవడం న్యాయమేనా? నిజానికి ఒక జనాకర్షక నాయకుడిగా తన కాళ్ల మీద తాను నిలబడగలిగే నాయకుడైతే, ప్రజలకు అప్రియమైన పనులు చేయవలసిన అవసరం మోదీకి ఉండేది కాదు. స్వయంశక్తిని పొందాక కూడా మునుపటి వలె విధేయుడిగా ఉండాలనడం సబబు కాదు. ఈ ఊహాజనిత ప్రశ్నలను పక్కన పెడితే, ఇప్పుడున్న స్థితిలో, మోదీని, ఆర్ఎస్ఎస్‌ను విడదీసి ఆలోచించడం ఉచితమేనా? సంఘపరివార్‌ను ఎంతో తీవ్రంగా వ్యతిరేకించే రచయిత్రి అరుంధతీరాయ్, మోదీ దిగిపోయి, అదే పార్టీనుంచి మరెవరైనా, సంఘ్ ఎంపిక చేసిన వ్యక్తి అయినా సరే, అధికారాన్ని చేపట్టాలని కోరడం ఆశ్చర్యం కలిగించింది. సంఘ్ కటాక్షం లేని మోదీ మెరుగుగా ఉంటారా? సంఘ్ ఇష్టపడే మరొక వ్యక్తి మెరుగుగా ఉంటారా? తిరుగులేని శక్తిగా పరిగణిస్తున్న వ్యక్తికి సొంత శిబిరం నుంచే విమర్శ వచ్చినప్పుడు, ఇక ఆ వ్యక్తి అవరోహణం మొదలైందన్న కృత్రిమ సంతృప్తి కలుగుతుంది. అతనొక్కడిని తొలగిస్తే చాలు అని జాతీయప్రతిపక్ష పార్టీ కూడా భావిస్తుంది. అతన్ని ప్రధానిని చేసిన సంస్థే తమను కూడా ప్రధానిని చేయవచ్చును కదా అన్న ఆశ కూడా ప్రతిపక్ష నేతలకు కలిగినా ఆశ్చర్యం లేదు.

# కృష్ణపట్నం ఆనందయ్య ఆయుర్వేదాన్ని 100% నమ్మొచ్చు

**ఒక కెమిస్ట్రీ లెక్చరర్ గారి విశ్లేషణ**
**సైన్స్ పేరిట ఆ మందును హేళన చేస్తున్న వారికి ఈ పోస్ట్ అంకితం...**
**ఒక సైన్స్ విద్యార్థిగాకాదు ఒక కెమిస్ట్రీ లెక్చరర్ గా అందులో ఔషధ రసాయన శాస్త్రం పాఠాలు చెప్పిన బోధకుడిగా చెప్తున్నా...**
**సైన్స్ పేరిట ఆయుర్వేదాన్ని దుష్ప్రచారం చేయొద్దు.. ?**

ఈ ప్రపంచానికి జ్ఞాన భిక్ష పెట్టింది భారతదేశ బౌద్ధ విశ్వవిద్యాలయాలు. ఈ ప్రపంచానికి ఆరోగ్యాన్ని ప్రసాదించిన తక్షశీల, నలంద ,వల్లభీ , విక్రమశీల లాంటి అనేక బౌద్ధ విధ్యాలయాలు...వేల సంవత్సరాల క్రితమే శరీరధర్మ శాస్త్రం , ప్రకృతి శాస్త్రం , ఆయుస్సును ఇచ్చే విజ్ఞానం ఆయూష్ విజ్ఞానం మీద అనేక పరిశోధనలు చేసి మానవజాతికి ఆరోగ్య బిక్ష పెట్టారు. ఈ రోజు విజ్ఞానానికి ఊహకు అందని ఈ ప్రకృతిలో ఉన్న ప్రతి మొక్క మీద పరిశోధనలు చేసి వాటి గూర్చి క్లుప్తంగా మూడు వేల సంవత్సరాల క్రితమే బోధించారు... మూడువేల సంవత్సరాల క్రితమే బుద్దుడి ఆస్థాన వైద్యుడు జీవకుడు శస్త్ర చికిత్సలు చేశాడు. బ్రైన్ సర్జరీ కూడా చేశాడు.

దేనికి ఏవిడెన్స్ కావాలి ఆయుర్వేదానికా...?

సరే నీవు నమ్ముతున్న సైన్స్ ఎవిడెన్స్ ఇస్తున్న వైధ్యం గూర్చి నీకు తెలుసా...?

ప్రమాణాలతో తయారు చేస్తున్న ఏ ఒక్క ఔషదానికైనా ఒక్క సైడ్ ఎఫెక్ట్ లేదు అని నిరూపించండి చూద్దాము. అప్పుడు సైన్స్ అందులో అల్లోపతి సైన్స్ గూర్చి మాట్లాడదాము...

ఈ విషయాలు తర్వాత చూద్దాము.

ప్రస్తుత కృష్ణపట్నం ఆనందయ్య కరోనా రోగులకు ఇస్తున్న ఆయూర్వేదిక్ మందు గూర్చి మాట్లాడదాము...

ఆనందయ్య తయారు చేస్తున్న మందులో ఈ క్రింది మూలికలు వాడుతున్నాడు...

1) అల్లం – అల్లం శ్వాసకోశ వ్యాధుల్లో ఉపయోగపడుతుందని సైన్స్ చెబుతుంది.

2) తాటిబెల్లం – ఆయుర్వేదంలో చేదు లేదా ఘాటైన మొక్కలను ఔషదంగా ఉపయోగెంచడానికి ఆ ఔషదాన్ని తాటిబెల్లంతో తీసుకుంటారు. తాటిబెల్లం రుచికి తియ్యగా ఉన్నా ఆ ఔషదం యొక్క గుణధర్మానికి నష్టం చేయదు కాబట్టి తాటిబెల్లాన్ని వాడతారు.

3) తేనే – తేనె ను ఆయుర్వేదంలో చాలా ఔషదాల్లో వాడతారు. ఔషధాలు డైరెక్ట్ గా రక్తంలో కలవడానికి చాలా రకాల ఔషధాలను తేనెతో కలిపి తీసుకుంటారు. తేనే కు కఫాన్నీ తగ్గించే గుణధర్మం ఉంటుంది.

4 ) నల్లజిలకర్ర – ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది.

అలసట , బలహీనతలను తగ్గిస్తుంది.

నల్లజిలకర్రకు యాంటీ మైక్రోబయాల్ లక్షణం ఉండటంచేత ఉదరంలో ఏర్పడే పురుగులను తొలగించడానికి , కడుపునొప్పికి , విరచనాల్లో మరియు గ్యాస్ట్రిక్ సమస్యల్ని తొలగిస్తుంది.

తేనే , నల్లజీలకర్ర , వెల్లుల్లి కలిపి వాడితే జలుబు , దగ్గు తగ్గుతుంది.

నల్లజిలకర్ర ఇన్సులిన్ ను అదుపులో ఉంచుతుంది కాబట్టి మధుమేహాన్ని తగ్గించడానికి ఉపయోగిస్తారు.

నల్లజిలకర్ర లో క్యాల్షియం, మెగ్నీషియం ,పోటాషియం ,పాస్పరస్ ,జింక్ ,మాంగనీస్ ,కాపర్ మరియు ఐరన్ ఖనిజ పోషకాలు ఉన్నాయి.

నల్లజిలకర్ర లో థైమోక్వీనోన్ ఉండటంచేత ఇది బయోయాక్టీవ్ కాంపోనెంట్ గా ఉపయోగపడుతుంది.

నల్లజిలకర్ర హనీకర , సూక్ష్మజీవుల నుండి మరియు బ్యాక్టీరియా నుండి శరీరాన్ని కాపాడుతుంది.

నల్లజిలకర్ర అధిక కోవ్వును కూడా తగ్గిస్తుంది.

5 ) తోకమిరియాలు– ఆయుర్వేదంలో తోకమిరియాలను స్వరపేటిక దోషాలను తొలగించడానికి ఉపయోగిస్తారు మరియు జలుబు , దగ్గు , కండరాల నొప్పికి తోకమిరియాలను వాడతారు.

6) లవంగాలు – లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టిరియల్ , యాంటీ వైరల్ లక్షణాలు జలుబు ,దగ్గను నివారిస్తుంది. లవంగాల్లోని యుజెనల్ అనే పధార్థానికి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లామెంటరీ గుణాలు ఉండటంచేత శరీరంలో సైటోకైన్లను తగ్గిస్తుంది కాబట్టి కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. లవంగాలను తలనొప్పిని తగ్గించడానికి ఉపయోగిస్తారు.

7) వేప – వేప మూడువేల సంవత్సరాల నుండి భారతదేశంలో వాడుతున్న ఒక ఔషధ మూలిక.

వేపలో సహజ కీటకనాసిని అజాదిరాచ్టిన్ కలిగి ఉంటుంది.

వేప రోగనిరోధక చర్యను మెరుఘుపరచడానికి, విభిన్న బ్యాక్టీరియా ,వైరస్ , శిలీంధ్రం మరియు పరాన్నజీవుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది.

దగ్గు , ఆస్తమా , కఫం వంటి శ్వాసకోశ సమస్యల్లో వేప ఉపయోగపడుతుంది.

వేప తెల్లరక్తకణాలైన లింఫోసైట్స్ , మోనోసైట్స్ లను గణనీయంగా పెంచుతుంది కాబట్టి శరీరంలో సంక్రమించే సూక్ష్మ జీవులపై పోరాడుతుంది.

వేపను కడుపునొప్పి , అతిసారం ,గ్యాస్ , అల్సర్ మొదలగు రోగాలను నయం చేయడానికి ఉపయోగిస్తారు.

8) నేరేడు – ఈ మొక్క లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల మూలంగా ఇది దివ్వ ఔషదంగా పనిచేస్తుంది. కాలేయాన్ని శుభ్రపర్చడానికి ఈ ఔషదాన్ని వాడతారు

జ్వరాన్ని తగ్గించడానికి నేరెడు చెట్టు ను వాడతారు.

ఈ మొక్క బ్యాక్టీరియల్ , వైరల్ ఇన్ఫెక్షన్ ల నుండి కాపాడుతుంది. అధిక రక్తపోటు ను నివారిస్తుంది.

9) మామిడి – కడుపులో పురుగులను తొలగించడానికి , జ్వరాన్ని తగ్గించడానికి , కాలేయసమస్యలో ఈ చెట్టును వాడతారూ.

10) నేల ఉసిరి– వైరల్ జ్వరాలకు తగ్గించడానికి ఈ మొక్కను వాడతారు. ఉదర మరియు మూత్ర సంబందిత రోగాలను తగ్గించడానికి మరియు హెపటైటిస్ –బి వైరస్ ను నిర్మూలించడానికి వాడతారు.

11) కొండపల్లేరు – ఆయాసం , ఉబ్బసంను తగ్గించడానికి వాడతారు. క్షయ వ్యాధితో దగ్గు మరియు దౌర్బల్యాన్ని తొలగించడానికి ఉపయోగిస్తారు.

ఈ చెట్టు మూత్ర సంబందిత రోగాలను తగ్గించడానికి మరియు సంతోష శక్తిని పెంచడానికి ఉపయోగిస్తారు.

12) కుప్పింటాకు – రోగనిరోధక శక్తిని పెంచడానికి , దగ్గు ,జలుబు , గొంతునొప్పిని తగ్గించడానికి ఉపయోగిస్తారు. కడుపులో ఉన్న నూలిపురుగులను తొలగించడానికి , కీళ్ల నొప్పులకు ఈ మొక్కను వాడతారు.

13) తెల్లజిల్లేడు పువ్వు : దీర్ఘకాలికంగా ఉన్న అస్తమాను నివారించడానికి ఉపయోగిస్తారు. ఈ మొక్క వేర్లను పాముకుటుకు విరుగుడుగా ఉపయోగిస్తారు.

14) పట్టా , 15) బుడ్డబుడస ఆకు , 16 ) ముళ్ళ వంకాయ గూర్చి నాకు తెలియదు. తెలుసుకునే ప్రయత్నం చేస్తాను.

ఆనందయ్య తయారుచేసిన ఔషదం కరోన రోగులకు 100% ఉపయోగపడుతుంది.

## కోవిడ్-19 పై అవగాహన కార్యక్రమం



పెనుగంచిప్రోలు, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: మండల ప్రజా ప రిషత్ కార్యాలయం నందు కోవిడ్–19 అవగాహన కా ర్యక్రమం నిర్వహించారు,జిల్లా కలెక్టర్ ఎండి ఇతీయా జ్ ఆన్లైన్ జూమ్ ద్వారా కరోనా వైరస్ ఉధృతిని, తీసు కోవాల్సిన చర్యలు గురించి చర్చించారు, గ్రామ స ర్పంచ్ లకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చిం చారు, ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బి రాజు, తాసిల్దార్ షాకీర్ నిషా బేగం,డాక్టర్ అనిల్ కుమార్, కె.పద్మావతి ఈఓ,పంచాయతీ కార్యదర్శు లు,మరియు మండలంలోని గ్రామ పంచాయతీ స ర్పంచ్ లు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడి యా మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రభుత్వం పారితోషకం ఇవ్వాలి:దామాల ప్రసాద్

వత్సవాయి, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: ప్రింట్ మీడియా మ



రియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు వారికి కూడా ప్రభుత్వము గౌరవ వేతనము అందజేయాలి,నేడు క రోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న ప్రస్తుత ఈ పరిస్థితులలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడి యా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజల సమస్యలు ప్రభు త్వానికి విన్నవిస్తూ పరిష్కార దిశగా వారు నిరంతరం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎక్కడ ఏమి జరి గినా తన మన కులం మతం ప్రాంత భేదాలు లేకుం డా ఆ పార్టీ ఈ పార్టీ అని చూడకుండా నిత్యం (భార్య పిల్లలను ఇంట్లో వదిలి) వార్తల సేకరణకు నిత్యం ప్రజ ల్లో ఉంటున్నారు వారు ఆర్థికంగా కూడా ఇబ్బందు ల కు గురవుతూ సతమతమవుతున్నారు (ఫోర్త్ పిల్లర్ ఆఫ్ సొసైటీ) అనుకునే మనం ప్రింట్ మీడియా మరి యు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులను మనం అశ్రద్ధ చేయవద్దు (పాస్టర్ లకిఇమాములుకిఅర్చకులకు) ఎ లాగైతే డబ్బుల రూపంలో ఇస్తున్నారు ప్రింట్ మీడి యా మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కూ డా ఇవ్వాలని దామాల విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర ప్ర భుత్వం పెద్ద మనసు చేసుకుని. వారిని కూడా ఆదు కోవాలని భారతీయ జనతా పార్టీ వత్సవాయి మం డల అధ్యక్షులు శ్రీ దామాల ప్రసాద్ వారికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

## చిరు జల్లులతో చల్లబడిన వాతావరణం

బెల్లంకొండ,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: పెదకూరపాడు నియోజకవర్గం బెల్లంకొండ మండలం లో శుక్రవారం ఆకాశం మబ్బులు చేసి ఒక్క సారిగా కురిసిన చిన్నపాటి చిరు జల్లులకి వాతావరణం ఒక్కసారిగా చల్లబడడం తో ఆబాల గోపాలం సేద తీరారు గత వారం రోజులుగా ఎండలు మండుతున్నాయి ఈ ఎండలకి ప్రజలు అల్లాడిపోయారు మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం నాడు పలు చోట్ల వర్షం కురిసింది ఈ వర్షానికి రైతులు వ్యవసాయానికి సన్ సిద్ధమవుతున్నారు



## వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఐదుగురు వ్యక్తులకు గాయాలు:ముగ్గురి పరిస్థితి విషమం



కంచికచర్ల, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని కీసర ఇన్వెంటర్ కెమికల్స్ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం లో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా వారిలో ఇరువురు పరిస్థితి విషమంగా ఉంది, విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తున్న కారు ఇన్వెంటా కర్మాగా రం సమీపంలో కల్వర్టును ఢీకొట్టి కల్వర్టులో పడిపో గా కారులో ప్రయాణిస్తున్న మహమ్మద్ అలీ ఖాన్ ,అ ర్బజ్ ఖాన్, ముస్తఫా ఖాన్, అంజాద్ అహ్మద్ అనే వ్య క్తులు తీవ్రంగా గాయపడ్డారు సంఘటనా స్థలానికి చే రుకున్న పోలీసులు రహదారి ఆంబులెన్స్ లో నంది గామ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా మ హమ్మద్ ముస్తఫా ఖాన్, అర్బజ్ ఖాన్ ల పరిస్థితి విష మంగా ఉండటంతో ఇరువురిని మెరుగైన చికిత్స ని మిత్తం విజయవాడ తరలించినట్లు తెలిసింది. కాగా డ్రైవర్ నిద్రలేమి కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.కంచికచర్ల బైపాస్ నందు జరిగిన మరొక రోడ్డు ప్రమా దంలో వెలది కొత్తపాలెం గ్రామంలో టీచర్ గా పనిచే స్తున్న జుజ్జువరపు ఆనంద శేఖర్ తీవ్ర గాయపడ్డాడు. విజయవాడ వైపు నుండి నందిగామ వైపు వస్తుండ గా అదుపుతప్పి ద్విచక్రవాహం డివైడర్ ను ఢీకొట్ట డంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఆనంద శే ఖర్ ఎడమ కాలు పూర్తిగా దెబ్బతిన్నది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు హుటాహుటిన రహ దారి ఆంబులెన్స్ లో నందిగామ ఏరియా ప్రభుత్వ హా స్పిటల్ కి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆనంద శేఖర్ ను విజయవా డ తరలించారు. సంఘటనా స్థలంలో మద్యం సీసా లభ్యమవటంతో క్షతగాత్రుడు మద్యం మత్తులో ఉం డి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండు రోడ్డు ప్రమాదాలు పై కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు మహిళ ఎస్ ఐ శ్రీమతి జి లక్ష్మీ తెలి పారు

## ఫీవర్ సర్వే పట్ల ఉదాసీనత తగదు: తహసిల్దార్



వేటపాలెం, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: ఫీవర్ సర్వే పట్ల సిబ్బంది ఉదాసీనతగా వ్యవహరించవద్దని తహసిల్దార్ కె ఎల్ మహేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక వేటపాలెం సచివాలయం –1 లో ఫీవర్ సర్వే పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిపై అయన మండి పడ్డారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు వాలంటీర్లను కలుపుకొని సర్వే నిర్వహించాలన్నారు, కొన్ని ప్రాంతాల్లో కేవలం వాలంటీర్లే సర్వే నమోదు చేస్తున్నారని సమాచారం ఉందని, వారికి మెడికల్ సిబ్బంది సహకారం అందించాలన్నారు. మండలంలోని పందిళ్ళపల్లి, రామన్నపేట, వేటపాలెం పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ఫీవర్ సర్వే నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా దగ్గు, జ్వరం, జలుబు, సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకుని మందులు అందజేయడం, కరోనా బాధితులను గుర్తించి పరీక్షలు చేయించడం, 8వ విడత ఫీవర్ సర్వే ద్వారా సలహాలు, సూచనలు వంటి పలు అంశాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి బి ప్రసాద్, విఆర్ఓ సత్యం, సచివాలయం–3 కార్యదర్శి పి రాజేశ్వరి,భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరోన సోకిన జర్నలిస్ట్ లకు ఎస్ఐ చేయూత



వేటపాలెం, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: నిత్యం ప్రజా శ్రేయస్సు కు పాటు పడుతూ, నిజాలను నిర్భయంగా వెలికి తీస్తూ, కలం సేవ చేస్తున్న జర్నలిస్ట్ ల కష్టం వెలకట్టలేనిదని వేటపాలెం ఎస్ఐ కె కమలాకర్ అన్నారు. ఇటివల కాలంలో కరోన సోకిన ఇద్దరు జర్నలిస్ట్ లకు అయన ఆర్థిక సాయం అందించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఒక్కరికి రూ 5,000/- చొప్పున తోటి విలేఖరులకు అందచేశారు. ఆ మొత్తాన్ని నవ్య కేబుల్ రిపోర్టర్ ఇరపని సురేష్, సూర్య రిపోర్టర్ శివారెడ్డి లకు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లకు ఆర్థిక సహాయం చేసిన ఎస్ఐ ఎస్ఐ కె కమలాకర్ ను విలేఖరులు నరసింహారావు, శ్రీను, అశోక్ తదితరులు కృతజ్ఞతలు తెలియచేశారు.

## డిసిసి ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో రాజీవ్ వర్దంతి వేడుకలు



నరసరావుపేట, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 30 వ వర్థంతి సందర్భంగా నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పిసిసి అధ్యక్షులు శైలజానాథ్ పిలుపు మేరకు నరసరావుపేట డీసీసీ ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ అత్యంత చిన్న వయస్సులో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని అన్ని రంగాలలో ముందంజ వేసే లాగున కృషి చేసిన మహనీయుడని, ముఖ్యముగాఎలక్ట్రానిక్స్ ,కంప్యూటర్ రంగాలలో దేశం ముందంజ వేసేదానికి కారకులైనారని , దేశం కోసం ప్రాణాలు వదిలిన త్యాగధనులు అని వారిని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు పచ్చిగూళ్ళ సుధాకర్,జిల్లా ఎస్.సి. సెల్ నాయకులు ఇమ్మాన్యూల్,కొండలు,మైనారిటీ నాయకులు కాజ, బాజి మొదలగు వారు పాల్గొని నారు. ఈ సంధ్భంగా కూలి లకు మాస్క్ లు , శాని టైజర్ లు పంపిణీ చేసినారు.

## 23న డయల్ యువర్ ఎమ్మెల్యే



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: ప్రస్తుతం కరోన మహమ్మారి కోరలు చాస్తున్న తరుణంలో ఇప్పటికే పొన్నూరు పట్టణంలో కోవిడ్ సెంటర్, కోవిడ్ కేర్ సెంటర్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. కిల్లర్ కరోనా ను జయించాలన్న సదుద్దేశంతో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని రూపొందించానని తాను చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రజల ఆశీర్వాదాలు తోడుకావాలని కోరారు. కరోన నియంత్రణకు అమూల్యమైన సలహాలు, సూచనలను తెలుసుకోవాలన్న సదుద్దేశంతో “డయల్ యువర్ ఎమ్మెల్యే” కార్యక్రమానికి శ్రీకారం చుదుతున్నానన్నారు. ఈనెల 23వ తేదీన మీకు “డయల్ యువర్ ఎమ్మెల్యే” కార్యక్రమం ద్వారా అందుబాటులోకి వస్తున్నానని శుక్రవారం ఆయన విలేకరుల కు తెలిపారు. కోవిడ్–19 వైరస్ చైన్ ను బ్రేక్ చెయ్యటానికి తీసుకోవాల్సిన మరిన్ని చర్యలను మీరే నేరుగా నాదృష్టికి తీసుకురావొచ్చు నన్నారు. ఈ నెల 23వ తేదీన (ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ) లి9493 68 7072లి నెంబర్ కు ఫోన్ చేసి మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను నాతో పంచుకోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.తొలుతగా పొన్నూరు పట్టణం, మండల ప్రజానీకంతో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాను, తదుపరి విడతల వారిగా చేబ్రోలు, పెదకాకాని మండలాల ప్రజలతో కూడా అతిత్వరలోనే ఈ కార్యక్రమం ద్వారా మాట్లాడతానని తెలిపారు



## కర్ఫ్యూ తో బోసిపోయిన రహదారులు

బెల్లంకొండ,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కర్ఫ్యూ వల్ల ప్రధాన రహదారులన్నీ నిర్మానుషంగా మారాయి కరోనా విలయ తాండవం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది ప్రతి ఒక్కరూ కచ్చితంగా మాస్క్ ధరించాలని భౌతిక దూరం పాటించాలని శానిటేజర్ లేదా సబ్బు నీ తప్పనిసరిగా వినియోగించాలని ఈ నియమాలను కచ్చితంగా పాటించే విధంగా చర్యలు చేపట్టింది ఈ కర్ఫ్యూ మధ్యాహ్నం 12 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు కర్ఫ్యూ అమల్లో ఉండేటట్లు సర్కార్ అమలు చేస్తుంది పోలీసులు అత్యవసర సేవల సిబ్బందిని మాత్రమే మినహాయించారు మధ్యాహ్నం 12 గంటల తర్వాత దుకాణాలు హొటల్లు మూతపడుతున్నాయి ఈ కర్ఫ్యూ ని ఎవరైనా సరే ఉల్లంగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని స్థానిక పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కరోనా వైరస్ నివారణ కోసం మందుల పంపిణి,..



చీరాల(ఒంగోలు) : కరోనా పాజిటివ్ వచ్చి చీరాల పట్టణంలో, వివిధ ప్రాంతాల్లో హోమ్ ఐసోలేషన్ వున్న వారికి, శుక్రవారం ఉచితంగా మందుల కిట్ లను అందజేయడం జరిగింది. కరోనా వైరస్ సోకిన భాదితులను ఆదుకోవాలని రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు బిశ్వ భూషణ్ హరి చందన్, రాష్ట్ర చైర్మన్ శ్రీధర్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు, కలెక్టర్ పోలా భాస్కర్, జిల్లా చైర్మన్ పి. ప్రకాష్ బాబు ఆదేశాల మేరకు, 1000 రూపాయల విలువ అయిన, మందుల కిట్ ను ఒక్కొక్కరికి అందజేయడం జరిగింది. మొత్తం 30 మందికి కిట్లు ఇస్తున్నట్లు చీరాల రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్.గుంటుపల్లి సుబ్బారావు తెలిపారు. ఈ పంపిణి కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ ఎన్.జయ ప్రకాష్, డేవిడ్ రాజు, అబ్దుల్, షాలేం రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెంజడ్పీటీసీ వైసిపి అభ్యర్థి ని గా పత్రం సమర్పిస్తున్న బండ్ల తిరుమలాదేవి

చీరాల(ఒంగోలు) : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను హైకోర్టు రద్దు చేయడంతో, ఎన్నికల్లో పోటీచేసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు దుంఖసముద్రంలో మునిగిపోయారు. మళ్లీ ఎన్నికలు జరిగితే.. మా పరిస్థితి ఏమిటని వారు మధనపడి పోతున్నారు. న్యాయపరమైన వివాదాల కారణంగా, చీరాల నియోజకవర్గంలో ఎంపీటీసీ ఎన్నికలు జరగలేదు. జడ్పీటీసీ ఎన్నికలు జరగ్గా , చీరాలలో వైసిపి అభ్యర్థులుగా ఆకురాతి పద్మిని , వేటపాలెంలో బండ్ల తిరుమలాదేవి పోటీ చేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల బరిలో లేకపోవడంతో, వీరి గెలుపు సునాయాసమని అందరూ భావించారు. ఏప్రిల్ ఎనిమిదివ తేదీన ఎన్నికలు జరిగి పోగా , ఫలితాల కోసం ఎదురు చూస్తుండగా, అసలు ఎన్నికలనే హైకోర్టు రద్దు చేయడంతో, అభ్యర్థులు హతాశులయ్యారు. మళ్లీ ఎన్నికలు జరిగే పక్షంలో, చీరాల వైసిపి రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకునే సూచనలు గోచరిస్తున్నాయి.

– డివిజన్ బెంచ్ లో ప్రభుత్వం సవాల్ చేసే అవకాశం

ఏపీలో ఏప్రిల్‌లో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రద్దు చేసిన హైకోర్టు.. కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు సూచించిన నిబంధనల ప్రకారం ఎన్నికలు జరగలేదని.. పోలింగ్ కు 4 వారాల ముందు నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశాలను కోర్టు తెలిపింది. అయితే సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ తీర్పుపై డివిజన్ బెంచ్ లో ప్రభుత్వం సవాల్ చేసే అవకాశముంది.



## నర్సీపట్నం డాక్టర్ సుధాకర్ మృతి

విశాఖ: గతేడాది కరోనా సమయంలో రాష్ట్ర సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించి సస్పెండ్ అయిన నర్సీపట్నం ఆసుపత్రి డాక్టర్ సుధాకర్ నేడు(శుక్రవారం) గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతిపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు డాక్టర్ సుధాకర్ బలయ్యారని ఆరోపించారు. సుధాకర్ మృతికి సీఎం జగన్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కాగా.. గతేడాది కరోనా సమయంలో కనీస వైద్య సౌకర్యాలు కూడా లేవని, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఎవరూ తమకు సహకరించడం లేదని తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో సుధాకర్‌ను రాష్ట్ర సర్కార్ విధుల నుంచి సస్పెండ్ చేసింది. హైకోర్టులో కేసు నడిచింది. కోర్టు కూడా సీబీఐతో విచారణ జరిపించి ఆయనకు సంబంధించిన ఫిర్యాదులపై నివేదిక సమీకరించింది.

# ప్రాణాలు విలువ తెలిసిన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

**నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



నరసరావుపేట, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: ప్రాణాల విలువ తెలిసిన ప్రజానాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా గా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కరోన లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ ప్రవేశపెట్టాం మని అన్నారు.జూమ్ బాబు ఎక్కడ ఉన్నా ఆంధ్రప్రదేశ్ కు వచ్చి ప్రజలకు సేవలు చెయ్ అని,రఘురామ కృష్ణం రాజుపై నిప్పులు చెరిగి, రాజీనామా చేసి మళ్ళీ గెలవాలని ఛాలెంజ్ చేసిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి.రాష్ట్రంలో వ్యాక్సిన్ కోసం గ్లోబల్ టెండర్ పిలిచిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని,రాష్ట్రంలో తగినంత ఆదాయం లేకపోయినప్పటికీ పేద ప్రజల సంక్షేమమే ముఖ్యం గా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.కేవలం కరోన లాంటి విపత్కర పరిస్థితుల్లో కొన్ని కోట్ల రూపాయల నిధులతో పేద ప్రజల కోసం ,వారి ఆకలి తీర్చడానికి అవసరమైన అన్ని రకాల నదుపాయాలు ఏర్పాటు చేసామని,కేవలం ఎన్నికల్లో మాత్రమే గెలవడానికి వాడే మేనిఫెస్టో ను గెలిచిన తరువాత కూడ ఎక్కడ మారవకుండా ఇచ్చిన మాట ప్రకారం మ్యానిఫెస్టోలో చెప్పిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు 94 శాతం పూర్తి చేశామని అన్నారు.మా పార్టీకి, మా గెలుపుకు వెన్నుముక మా మ్యానిఫెస్టో నాని,గతం లో కంటే ప్రస్తుతం అన్ని సామాజిక వర్గాల వారికి బడ్జెట్ లో పెద్ద పీట వేయటం జరిగిందని,విద్య,విద్యా, వ్యవసాయనికి పెద్ద పీట వేయటం జరిగిందని తెలిపారు.పక్క రాష్ట్రాల వారితో సరిచుసుకుంటే మన రాష్ట్రం లో కరోన తగ్గుముఖం పడుతుందని,.దేశం లో ఏ ముఖ్యమంత్రి కరోన కట్టడి కోసం చేయని పని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టారని,370 కోట్ల రూపాయల నిధులతో ఆక్సీజెన్ ప్లాంట్స్ ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వనికి సలహాలు ఇవ్వకపోగా జూమ్ మీటింగ్ లు పెట్టి సిగ్గు లేకుండ అధికారులను,పోలీస్ శాఖ ను ప్రభుత్వం పై బురద జల్లే పనులు చేయటం చంద్రబాబు ఇప్పటికైనా మానుకోవాలని హితవుపలికారు.దమ్ము ,ధైర్యం ఉంటే రఘురామ కృష్ణం రాజు తన పదవికి రాజీనామా చెయ్యాలని,తల్లీ పాలు తాగి రొమ్ము మీద కొట్టే వ్యక్తి చంద్రబాబు నాయుడు అటువంటి వ్యక్తితో చేతులు కలిపి తల్లి లాంటి పార్టీ పై, తమ నాయుకుడిపై అసభ్య పదాలు వాడు తున్నడని , పేద ప్రజల కష్టం తెలిసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.

# ఆయుర్వేదంలో బ్లాక్ ఫంగస్‌కు మందు ఉంది:డాక్టర్ శ్రీనివాస నాయక్





పొన్నూరు, మే 21, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఇటీవల కరోనా బారినపడి కోలుకున్న వారిలో బ్లాక్ ఫంగస్ అత్యంత ఆందోళన పెడుతున్న జబ్బుగా ఉన్నదని, దీనిని పూర్తిగా నయంచేసే శక్తి ఆయుర్వేద మందులకు ఉన్నదని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు శ్రీనివాస్ నాయక్ చెప్పారు. వాస్తవానికి 500 ఏండ్లకు ముందు నుంచి ఇలాంటి లక్షణాలు ఉన్న జబ్బులకు ఆయుర్వేద వైద్యం ద్వారా లక్షల మందికి పూర్తిగా నయం అయిన ఘటనలు ఉన్నాయని అన్నారు.ఆయుర్వేద మందుల ద్వారా ప్రాణనష్టం లేకుండా కాపాడవచ్చన్నారు. ఇప్పటికే అనేకమంది ఈఎస్టీ దవాఖానలో చికిత్స పొందుతున్నారని, ప్రభుత్వం ఆయా దవాఖానల్లో ఆయుర్వేద మందులను అందజేస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా బ్లాక్‌ఫంగస్‌కు అల్లోపతి మందులు ఇప్పటికే తీసుకుంటున్నప్పటికీ ఈ ఆయుర్వేద మందులు కూడా వాడవచ్చని వివరించారు. రాష్ట్రంలోని అన్ని ఆయుర్వేద షాపుల్లో ఈ మందులు దొరుకుతాయని, ప్రభుత్వం వీటిని ఉచితంగా అందుబాటులోకి తేనున్నదని చెప్పారు. పలువురు సీనియర్ ఆయుర్వేద వైద్య నిపుణులు మాట్లాడుతూ.. కొవిడ్ సెకండ్ వేవ్‌లో వైరస్ లక్షణాల్లో ఆకలి చచ్చిపోతున్నదని, వాంతులు, విరోచనాలు అవుతున్నాయని అన్నారు. అలాంటి సమయంలో భయపడకుండా కొన్ని గంటలపాటు ఏమీ తినకుండా జావ, ఇతర ద్రవాలు తీసుకొని కొద్దిగా శక్తి వచ్చిన తర్వాత బలవర్ధకమైన ఆహారాన్ని తినాలని సూచించారు. స్టెరాయిడ్స్, యాంటిబయోటిక్స్‌ను తగ్గించడం వల్ల బ్లాక్ ఫంగస్ రాకుండా కాపాడుకోవచ్చని సూచించారు.

బ్లాక్ ఫంగస్‌కు ఆయుర్వేద మందులు ఇవే..

కరోనా చికిత్స పొందిన వారిలో తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న బ్లాక్ ఫంగస్‌ను నియంత్రించేందుకు ఆయుర్వేద వైద్యంలో పలు ఔషధాలు ఉన్నట్టు సంబంధిత విభాగాలు వెల్లడించారు. బ్లాక్ ఫంగస్ నివారణకు వాడాల్సిన మందులు, వాడే విధానాన్ని రెండురకాలుగా వివరించారు.

గంధక రసాయనం. దీన్ని 500 మిల్లీగ్రాంలు రోజుకు మూడుసార్లు భోజనం తర్వాత వేసుకోవాలి.

వొకిషాదివటి. దీన్ని 250 మిల్లీగ్రాంలు రోజుకు రెండుసార్లు భోజనానికి ముందువేసుకోవాలి.

వసంత కుసుమాకర రస్.. దీన్ని 125 మిల్లీగ్రాంలు రోజుకు రెండుసార్లు తీసుకోవాలి.

శుభ్ర భస్మ.. ఇది 500 మిల్లీగ్రాంల చూర్ణాన్ని 50 మిల్లీలీటర్ల నీటిలో కలుపుకొని పుక్కిలించాలి.

నారదీయ లక్ష్మీ విలాసరస్.. దీన్ని 500 మిల్లీగ్రాంలు రోజుకు రెండుసార్లు భోజనం తర్వాత తీసుకోవాలి.

కైషోర గుగ్గులు.. రోజుకు మూడుసార్లు భోజనం తర్వాత 500 మిల్లీగ్రాంలు తీసుకోవాలి.


సుదర్శన ఘన వటి– దీన్ని 500 మిల్లీగ్రాంలు రోజుకు రెండుసార్లు భోజనానికి ముందు తీసుకోవాలి.

నిషా ఆమ్లకి.. దీన్ని 500 మిల్లీగ్రాంలు రోజుకు మూడుసార్లు భోజనానికి ముందు తీసుకోవాలి.

ఈ మందులను వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే వాడాలి.

# తెలంగాణ ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలి

- **ఐ.పీ.యం. ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావుడిమాండ్**
- **స్వరాష్ట్రం తెలంగాణ కు వెళ్ళాలను కునే ఉద్యోగులకు సంఘం అండగా ఉంటుంది**
- **సాక్షాత్తూ కోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ, ఎవరు పట్టించుకోకుండా వున్నారు**





ఒంగోలు : ఎన్నో సంవత్సరాలుగా స్వరాష్ట్రం తెలంగాణ కు వెళ్ళాలని ,ఎదురు చూస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐపీఎం లో ,విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని, ఈమధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్వరాష్ట్రంతెలంగాణకు వెళ్ళుటకు, అనుమతి పొందిన ఉద్యోగులకు ఇచ్చిన మాటమేరకు, ఈమధ్య నే తెలంగాణ ఉద్యోగులు 711 మందిని తెలంగాణా కు పంపిన విషయం విదితవే. అటువంటి విధానం ద్వారా మాకు అవకాశం కల్పించమని, మేము కూడా తెలంగాణ వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని, వెంటనే ప్రభుత్వం న్యాయం చేయాలని మా విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐ.పీ.యం. ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు చొరవ చూపాలని , అసోసియేషన్ వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఎంతో కాలంగా స్వ రాష్ట్రానికి వెళ్లాలని ఎదురుచూస్తున్న డిపార్ట్ మెంట్ లో 14 మంది ఉన్నారని , అయితే సాక్షాత్తూ కోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ, సరైనటువంటి విధానం ద్వారా, ఇప్పటి వరకు ఎవరు పట్టించుకోకుండా వున్నారని, ఈ సమస్య పరిష్కారానికి, డిపార్ట్ మెంట్ అసోసియేషన్ కృషి చేయాలని ఉద్యోగులు మహేష్ కుమార్, అశోక్, నర్సిరెడ్డి, సంధ్యారాణి , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.స్వరాష్ట్రం తెలంగాణ కు వెళ్ళాలను కునే ఉద్యోగులకు సంఘం అండగా ఉంటుందని, ఈ విషయం ప్రభుత్వానికి తెలియజేసి 10 వ షెడ్యూల్ లోని విభజన చేయు ప్రేమ్ చంద్రారెడ్డి దృష్టి కి తీసుకుని వెళతామని, అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టా తీసుకుని వెల్లి .సమస్య పరిష్కరించే దానికి, సంఘం కృషి చేస్తుందని.వినుకొండ రాజారావు తెలియజేశారు. ఆతర్వాత గొల్లపూడి లోని రాష్ట్ర .ఐ పి.యం. డైరెక్టరేట్ లో డైరెక్టర్ డాక్టర్ మంజరికి, ఆంధ్రప్రదేశ్ ఐపీయం.ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు వినతిపత్రం సమర్పించారు . తెలంగాణ ఉద్యోగులను స్వ రాష్ట్రానికి పంపడానికి చొరవ తీసుకోవాలని, డైరెక్టర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు. తెలియజేశారు.

# రఘురామకు చిత్రహింసలు నిజమే





నరసాపురం పార్లమెంట్ సభ్యుడు రఘురామకృష్ణరాజును సీఐడీ అధికారులు కస్టడీలో చిత్రహింసలకు గురిచేసినట్టు ముగ్గురు వైద్యుల నివేదిక పేర్కొంది. వైద్య పరీక్షల నివేదికపై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ వినీత్ శరన్.. ఆర్మీ ఆస్పత్రి వైద్య నివేదిక అందినట్టు తెలిపారు. ముగ్గురు వైద్యులు పరీక్షించి ఎక్స్–రే, వీడియో పంపారని అన్నారు. జనరల్ ఎడిమాతోపాటు గాయాలున్నట్టు నివేదికలో పేర్కొన్నారని జస్టిన్ శరన్ వివరించారు. రఘురామ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపించారు.కస్టడీలో ఎంపీని చిత్రహింసలకు గురిచేసిన విషయం నిజమేనని తేలిందని ముకుల్ రోహిత్గీ వ్యాఖ్యానించారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. సిట్టింగ్ ఎంపీకే ఇలా జరిగితే సాధారణ ప్రజల పరిస్థితేంటని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన దుష్యంత్ దవే.. ఆయన స్వయంగా చేసుకున్నావా? కాదా అనేది తెలియాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా స్పందించిన ధర్మాసనం.. ఆస్పత్రికి తీసుకెళ్లే ముందు ఎంపీ స్వయంగా గాయాలు చేసుకుంటున్నారా? అని ప్రశ్నించింది. ఈ సమయంలో కేసును సోమవారానికి వాయిదా వేయాలన్న ప్రభుత్వం తరఫున న్యాయవాది అభ్యర్థను ధర్మాసనం తిరస్కరించింది. తదుపరి విచారణ శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటకు వాయిదా వేసిన ధర్మాసం.. అప్పుడే వాదనలు వింటామని స్పష్టం చేసింది.మధ్యాహ్నం 12 గంటలప్రాంతంలో జస్టిస్ వినీత్ శరణ్, జస్టిస్ బి.ఆర్. గవాయిలతో కూడిన ధర్మాసనం 25 నంబర్ ఐటమ్‌గా ఈ కేసు విచారణకు వచ్చింది. రాజద్రోహం, తదితర కేసులను మోపి సీఐడీ అరెస్టు చేసిన రఘురామకృష్ణ రాజుకు సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేసి తమకు నివేదిక సమర్పించాలనిహొసుప్రీంకోర్టుహొమే 17న ఆదేశించిన విషయం తెలిసిందే. వైద్యపరీక్షలకు సంబంధించి ఆర్మీ ఆస్పత్రి వైద్యులు రూపొందించిన నివేదిక... తెలంగాణ హైకోర్టు ద్వారా గురువారం సుప్రీంకోర్టుకు చేరింది. తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ రఘురామకృష్ణరాజు వేసిన ఎస్ఎల్‌పీకి (స్పెషల్ లీవ్ పిటిషన్) కౌంటర్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ కూడా కోర్టు పరిశీలనలో ఉంది. మొత్తం ఉదంతంలో వైద్య పరీక్షల నివేదిక, ఆయనపై మోపిన సెక్షన్లు కీలక పాత్ర పోషించనున్నాయని న్యాయ నిపుణులు అంటున్నారు.

# సహృదయంతో ఆలోచిస్తే, కృష్ణపట్నం వైద్యం ద్వారా కరోనా నుంచి గట్టెక్కవచ్చు

- ప్రభుత్వం త్వరితగతిన, యుద్ధప్రాతిపదికన స్పందిస్తే ఉపయోగం
- రోటరీ, లయన్స్ వంటి స్వచ్ఛంద సంస్థల సేవలు వినియోగించుకోవచ్చు
- 108, 104 పక్కనబెట్టినా, రేషన్ వాహనాలను వాడుకోవచ్చు
- ఆయుర్వేద వైద్యులను, సామాజిక సేవకులను వినియోగించుకోవచ్చు
- ఆనందయ్యకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉంది





ఒంగోలు,మే 21, ప్రజాపాలన ప్రతినిధి: నిన్నటి వరకు ఒక ప్రాంతంలోనూ.. ఆ తరవాత జిల్లాలోనూ... మరి కొద్ది రోజులకు రాష్ట్రంలోనూ.... ఇప్పుడు ఏకంగా నాలుగైదు రాష్ట్రాలకు....... ఆనందయ్య ఆయుర్వేద వైద్యం ప్రచారంలోకి వచ్చింది.ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా కరోనాను నిర్మూలిస్తుంది అన్న నమ్మకం కూడా రావడంతో, ఊహించని రీతిలో వేలాది మంది ప్రజలు ఆ గ్రామంలో బారులు తీరుతున్నారు. తద్వారా శాంతి భద్రతల పరిరక్షణ ఇబ్బందికరంగా మారడంతోపాటు, వారు తయారు చేసే మందు కోసం ప్రజలు విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి, తమకంటే తమకు కావాలని, ఘర్షణలకు పాల్పడే ప్రమాదం పొంచి ఉంది.

– ప్రత్యామ్నాయ మార్గాలు ఇవి..!

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో రోటరీ, లయన్స్, సత్యసాయి సేవా సమితి వంటి సేవా సంస్థలు ఎన్నో ఉన్నాయి. వారి అందరి సహకారాన్ని తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా, ప్రతి జిల్లాలోని ఆయా మండలాలలో, మండలానికి ఒక చోట, ఆనందయ్య తెలిపే ఆయుర్వేద మందులు పంపిణీ చేసినట్లయితే కరోనాను నియంత్రించడంతో పాటు, ప్రజలు గుంపులు గుంపులుగా చేరడాన్ని నివారించవచ్చు. నెల్లూరు కూడా వెళ్లలేని పేద వారికి సైతం ఆ మందును అందజేసే అవకాశం ఉంది.

– ప్రభుత్వం త్వరిత గతిన స్పందిస్తే మంచిది

కొన్ని కోట్ల రూపాయలు వ్యయం చేసి వ్యాక్సిన్లు కొనుగోలు చేసే బదులు, ఆయుర్వేద మందు పంపిణీ పై దృష్టి సారిస్తే, భవిష్యత్తులో కరోనా మహమ్మారి నివారణ సాధ్యపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా నేటి వరకు చుట్టుపక్కల రాష్ట్రాలు ఎలా అయితే ఎగబడినాయో, భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల ప్రజలు, కృష్ణపట్నం వైపు చూసే అవకాశాలు కూడా ఉన్నాయి. అదే జరిగితే అంత మంది ప్రజలను నివారించటం, నియంత్రించడం చాలా కష్టం అవుతుంది.

– ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి

ఒక్కొక్క జిల్లాలో జిల్లా కలెక్టర్, మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ఆయా మండలాలలో మండలస్థాయి అధికారుల పర్యవేక్షణలో, స్వచ్ఛంద సేవాసంస్థల సహకారంతో, ఆ ప్రాంత ఆయుర్వేద వైద్యుల సౌజన్యంతో, ఈ కరోనా మందు పంపిణీ చేయడం వల్ల సమస్య సులువుగా పరిష్కరించే అవకాశం ఉంది. ఆయుర్వేద వైద్యులు ఆనందయ్య సలహాతో, స్వచ్ఛందంగా సేవ చేసే సంస్థల ప్రతినిధులు, రాష్ట్రవ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఉన్న ఆయుర్వేద వైద్యులు, సమిష్టిగా ఆ కరోనా ఆయుర్వేద మందు తయారు చేసే విధానాన్ని తెలుసుకొని, ఏ మండలానికి ఆ మండలంలోనే, ఆ మందు పంపిణీ చేసేలా, ప్రభుత్వం తగిన చర్యలు, ప్రణాళికాయుతంగా తీసుకుంటే సరిపోతుంది.

– వ్యాక్సిన్ అందజేసే ప్రక్రియ విధానాన్ని అమలు పరిస్తే చాలు

వ్యాక్సిన్ అందజేసే ప్రక్రియ ఏ విధంగా అయితే జరుగుతుందో, అదే విధానాన్ని ఆయుర్వేద వైద్యులు ఆనందయ్య, ఆయుర్వేద మందులు పంపిణీ చేసేందుకు వినియోగిస్తే సరిపోతుంది. సహృదయంతో ప్రభుత్వం ఆలోచించి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడితే ఇవన్నీ సాధ్యం. మహోన్నత వ్యక్తిత్వం కలిగిన ఆనందయ్య సహకారంతో, రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైతే ఆన్లైన్లో, ఆయన తయారు చేసే మందు, తయారీ విధానాన్ని, వాడే పద్ధతిని ఆయా ప్రాంతాలలో ఉండే ప్రజలకు తెలియజేసి, వారివారి ప్రాంతాలలోనే, వారికి ఆ ఆయుర్వేద మందు లభించేలా, చర్యలు చేపట్టడం వలన ఉపయోగం పొందే అవకాశాలు ఉన్నాయి.

– కొండంత దిక్కులా ఉన్న ఆనందయ్య పై అభిమానం, ఈర్ష రెండు ఉన్నాయి

ప్రపంచ దేశాలు వణికిపోతున్న కరోనా మహమ్మారి నివారించేందుకు, పైసా ఆశించకుండా ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న, ఆయుర్వేద వైద్యులు ఆనందయ్య పట్ల, ప్రజలలో కృతజ్ఞతాభావం, అభిమానం చాలా ఎక్కువగా ఉంది.అదే క్రమంలో తమకు వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారన్న ఈర్ష్య, మెడికల్ మాఫియాలో ఉండే అవకాశాలు కూడా ఉన్నాయి. తద్వారా ఆనందయ్యకు, ఆనందయ్య కుటుంబానికి ప్రమాదం కూడా పొంచి ఉండే అవకాశాలు కూడా లేకపోలేదు.అంతేకాక లక్షలు, కోట్లు వ్యయం చేసి పెద్దపెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్ నిర్మించి కరోనా ద్వారా సంపాదిద్దాం అనుకున్న మెడికల్ మాఫియా వలన ఆయుర్వేద వైద్యులు ఆనందయ్య కుటుంబానికి ప్రమాదం పొంచి ఉండవచ్చు ఏ స్వార్థం లేకుండా పదిమంది మంచి మేలు కోరే ఆయుర్వేద వైద్యులు ఆనందయ్య అతని కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం కూడా ఉంది.


– ప్రభుత్వానికి వ్యాక్సిన్ కోసం కోట్ల రూపాయల వ్యయం చేయాల్సిన అవసరం తప్పుతుంది

అంతేకాకుండా అతి తక్కువ ఖర్చులోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు కరోనా మహమ్మారి నివారణకు కావలసిన ఆయుర్వేదమందు పంపిణీ చేసే అవకాశం దొరుకుతుంది.ఇప్పటివరకు జిల్లా రాష్ట్రం చుట్టుపక్కల రాష్ట్రాల ప్రజలు కృష్ణపట్నం మందు కోసం వస్తున్నారు ఇది విజయవంతం అయ్యే కొద్ది ఉత్తరాది రాష్ట్రాలు, దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల వారు కూడా, నెల్లూరు కృష్ణపట్నం వైపే చూస్తారేమో..!, అక్కడి ఆయుర్వేద వైద్యం కోసం వస్తారేమో.!, ఇంతెందుకు.. భారతదేశంలో ఇలా జరుగుతుంది అని తెలిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు వారందరూ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వైపు అడుగులువేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అందుకే యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి, ఆంధ్రప్రదేశ్లో ఉన్న రాష్ట్ర ప్రజలందరికీ ఆయుర్వేద మందు అందేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందేమో ఆలోచించాలి

– ఆయుర్వేద మందు పంపిణీ 2 రోజుల పాటు నిలిపివేత

కరోనా మందు కోసం కృష్ణపట్నంకు రెండు రాష్ట్రాల నుంచి, క్యూ లైన్లు వేలాది మంది జనాలు..ఆనందయ్య కరోనా ఆయుర్వేద మందు పంపిణీ ప్రాంతం వద్ద పరిస్థితి అదుపు తప్పింది. అదుపు చేయడం పోలీసులకు కష్టతరంగా మారుతోంది. ప్రస్తుతం అక్కడ 5 వేల మందికి మందు తయారు చేశారు. కానీఅక్కడ ఉన్న జనం 35 వేల మంది సువారు. పాజిటివ్ పెషెంట్స్ ఎక్కువగా ఉన్నారు.

# బ్యాంకుల ప్రైవేటీకరణ కోసమే ఎఆర్‌పి ఏర్పాటు



ఉద్దేశపూర్వకంగా రుణాలు ఎగ్గొడుతున్న వారికి ఈ విధానం అత్యంత లాభదాయకంగా ఉంటుంది. అదే వారి ఆస్తులను స్వాధీనం చేసుకొంటే బ్యాంకులు నష్టపోయిన మొత్తాన్ని వసూలు చేయవచ్చు. కాని ప్రభుత్వం అటువంటి నిర్ణయం తీసుకోకుండా ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీని ఏర్పాటు చేయటం ద్వారా రుణాలు ఎగ్గొట్టిన వారికి లబ్ధి చేకూరుస్తున్నది. కొన్ని సందర్భాలలో రుణాలు ఎగ్గొట్టినవారే బినామీ పేర్లతో వేలంలో పాల్గొని, నామమాత్రపు ధరలకు అదే ఆస్తులను తిరిగి స్వంతం చేసుకొంటున్నారు.

బ్యాంకులు ఎదుర్కొంటున్న ఎన్‌పిఎ (వసూలు కాని రుణాలు)ల సమస్యను పరిష్కరించటం కోసమంటూ ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ప్రభుత్వ బ్యాంకుల ఉనికికి ప్రమాదం కలిగించి, వాటిని ప్రైవేటీకరించటానికి దారితీస్తాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఖాతాల లోని వసూలు కాని రుణాలను తీసుకొని, అంతిమంగా వాటిని పరిష్కరించటం కోసం అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీ- ఎఆర్‌పి) ని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో ఇప్పటికి 28 ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీలు ఉన్నా మరొకదానిని ఎందుకు ఏర్పాటు చేస్తున్నారనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు తీసుకుని, చెల్లించని బకాయిలను వసూలు చేయటంలో ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీలు ఉపయోగపడటం లేదని గత అనుభవం రుజువు చేస్తున్నది. సరళీకరణ విధానాలు ప్రారంభమైన తర్వాత బ్యాంకులు ఇచ్చిన రుణాలలో వసూలు కాని బాకీల సమస్య ప్రధానంగా ముందుకు వచ్చింది. అంతకు ముందు బ్యాంకులు ఇచ్చిన రుణాలలో వసూలు కాని బకాయిల సమస్య నామమాత్రంగానే ఉండేది. కాని సరళీకరణ విధానాలు ప్రారంభమైన తర్వాత మౌలిక సదుపాయాల కల్పనా రంగంలో విధానాలతో పాటు, బ్యాంకుల రుణ ప్రాధాన్యతలను కూడా ప్రభుత్వం మార్చింది. అంతకు ముందు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రభుత్వసంస్థలే నిర్మించేవి. టెలిఫోన్, విద్యుత్, రోడ్లు, ఓడరేవులు, విమానాశ్రయాలు తదితరాలను ప్రభుత్వ రంగం లోని సంస్థలే నిర్మించేవి. కాని సరళీకరణ విధానాలతో ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాలనే వాదనతో ప్రైవేటు సంస్థల ప్రవేశానికి మార్గం సుగమం చేశారు. కొన్ని ప్రాజెక్టులను ప్రైవేటు సంస్థలు స్వంతంగా తీసుకోగా, మరి కొన్నింటిలో పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) విధానాలను ప్రవేశపెట్టారు. ఈ సంస్థలు నిర్మిస్తున్న ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వటం కోసం ఇండియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఐఎఫ్‌సిఎల్)ను 2006లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సంస్థ మొత్తం ప్రాజెక్టు పెట్టు బడిలో 20 శాతం దీర్ఘకాలిక రుణంగా ఇస్తుంది. 10 శాతం ప్రభుత్వ గ్రాంట్లు, ప్రాజెక్టుల నిర్వాహకుల పెట్టుబడి ఉన్నా, 70 శాతం పెట్టుబడులను ప్రభుత్వ బ్యాంకులే ఇవ్వాల్సి వచ్చింది. సరళీకరణ విధానాలతో మరో పరిణామం కూడా సంభవించింది. దేశంలోకి విదేశీ పెట్టుబడులు రావటానికి ఉన్న ఆటంకాలను ప్రభుత్వం తొలగించటంతో విదేశీ పెట్టుబడులు రావటం పెరిగింది. ఆ నిధులు బ్యాంకుల వద్ద పోగుపడి, అధికంగా రుణాలు ఇవ్వాల్సిన పరిస్థితిని ఎదుర్కొన్నాయి. అటువంటి పరిస్థితులలో మౌలిక రంగ ప్రాజెక్టులకు రుణాలివ్వటం ప్రారంభించాయి. దానితో పాటు ప్రభుత్వాల లోని ముఖ్యుల ఒత్తిడితో లాభదాయకం కాని ప్రాజెక్టులు, పరిశ్రమలకు కూడా రుణాలు ఇచ్చాయి. మౌలిక రంగంలో నిర్మించే ప్రాజెక్టులు పూర్తి కావటం, వాటిపై లాభాలు రావటానికి ఎక్కువ కాలం పట్టటం, బ్యాంకులు తమ డిపాజిట్‌దారులకు స్వల్పకాలంలో చెల్లింపులు చేయాల్సి రావటంతో బ్యాంకులకు సమస్యలు ఎదురవసాగాయి.

మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం రుణం తీసుకున్న సంస్థలు సకాలంలో రుణ వాయిదాలు చెల్లించకపోవటం పెరిగింది. ఇందుకు రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి-ఆ సంస్థలు నిర్మించిన ప్రాజెక్టులపై ఆశించిన లాభాలు రాకపోవటంతో రుణాలు చెల్లించలేని స్థితిలో పడిన సంస్థలు కొన్ని ఉన్నాయి. రెండవది- లాభాలు వస్తున్న సంస్థలు కూడా ఉద్దేశ్యపూర్వకంగానే రుణాలు చెల్లించకుండా తమ లాభాలను ఇతర రంగాలలోకి తరలించాయి. ఫలితంగా బ్యాంకులకు తిరిగిరాని బకాయిలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం రుణాలు చెల్లించని వారిపై చర్యలు తీసుకోకుండా బ్యాంకులను బలిపశువులను చేస్తున్నది.

## ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీ ఏం చేస్తుంది ?

ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీ బ్యాంకులకు బకాయి పడిన సంస్థలు ఉన్న రుణం మొత్తాన్ని వసూలు చేయటానికి బాధ్యత తీసుకోకుండా, ఆ రుణాన్ని ఎంత మొత్తం తగ్గించి వసూలు చేయటానికి అవకాశం ఉందో ఆ మేరకే బాధ్యత తీసుకొంటుంది. బ్యాంకుల వద్ద వసూలు కాకుండా చెడ్డ రుణాల జాబితా లోకి చేరిన వాటిలో ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీ అమ్మకానికి తీసుకొనే ఆస్తుల విలువను రేటింగ్ ఏజన్సీలు అంచనా వేస్తాయి. ఆస్తులను అమ్మటానికి నిర్ణయించే ధరలు ఆస్తులు కొనేవారికి ఆకర్షణీయంగా ఉండాలని ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీలు వాదనలు చేస్తున్నాయి. ఎన్‌పిఎ ల అమ్మకానికి నిర్ణయించిన ధరకు సబ్సిడీని కూడా కలిపి వేలం వేస్తారు. ఈ విధానం పరిమితమైన ఫలితాలను మాత్రమే ఇచ్చింది. ఎన్‌పిఎ లను అమ్మటం ద్వారా 2006-07 నుండి 2012-13 మధ్య సంవత్సరానికి సగటున రూ. 10 వేల కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. ఆస్తిని అమ్మటానికి ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీకి ఐదు సంవత్సరాలు గడువు ఇస్తారు. అప్పటికీ అమ్మకం పూర్తికాకపోతే మరో మూడు సంవత్సరాలు పొడిగిస్తారు. ఉద్దేశపూర్వకంగా రుణాలు ఎగ్గొడుతున్న వారికి ఈ విధానం అత్యంత లాభదాయకంగా ఉంటుంది. న్యాయంగా రుణాలు చెల్లిస్తున్నవారికి కూడా రుణాలు ఎగ్గొడితే లాభం వస్తుందనే భావనను కలిగిస్తుంది. తాము రుణం తీసుకున్న సంస్థ కార్యకలాపాల ద్వారా లాభాలు సంపాదించి, ఆ లాభాలను ఇతర సంస్థలకు తరలించి, బ్యాంకులకు రుణాలను ఎగ్గొట్టిన వారు దర్జాగా తిరుగుతుండగా, దివాళా తీయించిన సంస్థను స్వాధీనం చేసుకొంటే వచ్చే ఆదాయం నామమాత్రంగానే ఉంటుంది. అదే వారి ఆస్తులను స్వాధీనం చేసుకొంటే బ్యాంకులు నష్టపోయిన మొత్తాన్ని వసూలు చేయవచ్చు. కాని ప్రభుత్వం అటువంటి నిర్ణయం తీసుకోకుండా ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీని ఏర్పాటు చేయటం ద్వారా రుణాలు ఎగ్గొట్టిన వారికి లబ్ధి చేకూరుస్తున్నది. కొన్ని సందర్భాలలో రుణాలు ఎగ్గొట్టినవారే బినామీ పేర్లతో వేలంలో పాల్గొని, నామమాత్రపు ధరలకు అదే ఆస్తులను తిరిగి స్వంతం చేసుకొంటున్నారు.

బ్యాంకులకు వస్తున్న నష్టాన్ని ఈ విధానం వలన పూడ్చుకోవటం సాధ్యం కాదు. బ్యాంకుల నుండి ఆస్తుల పునర్నిర్మాణ కంపెని తీసుకున్న ఎన్‌పిఎలు తక్కువ ధరకు అమ్ముడుపోతాయి. అవి అమ్ముడు పోయేవరకు ఆస్తి విలువలో 1.5 శాతం ప్రతి సంవత్సరం ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీకి బ్యాంకు కమిషన్‌గా చెల్లించాలి. అమ్ముడయిన తర్వాత కూడా బ్యాంకులకు తక్కువ మొత్తమే జమ అవుతుంది. అంటే బ్యాంకులు నికరంగా నష్టపోతాయి. బ్యాంకులు నష్టాలలో ఉన్నాయని, వాటికి ద్రవ్యాన్ని అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. తద్వారా వాటిని క్రమంగా ప్రైవేటీకరించటానికి మార్గం సుగమం చేస్తున్నది. వాస్తవంగా బ్యాంకులు నష్టాల లోకి పోవటానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణం. ఈ విధానాల వలన రుణాలు తీసుకున్న ప్రైవేటు సంస్థలు లాభాలలోకి, ప్రభుత్వ బ్యాంకులు నష్టాలలోకి వెళుతున్నాయి. ప్రభుత్వం దానిని కప్పి పుచ్చి, బ్యాంకులపై నేరాన్ని మోపుతున్నది. ప్రైవేటీకరణ విధానాలలో భాగంగా బ్యాంకులను కూడా ప్రైవేటీకరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

2018-19, 2019-20 సంవత్సరాలలో బ్యాంకులు వరుసగా రూ. 2,36,265, రూ. 2,34,170 కోట్లు, 2020-21 మొదటి త్రైమాసికంలో రూ. 1,15,038 కోట్లు, మొత్తం రూ. 5,85,473 కోట్ల రుణాలను రద్దు చేశాయి. ఈ బకాయిలకు సంబంధించి రూ. 68,125 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. బ్యాంకులకు పెట్టుబడులను అందించటం కోసం 2015లో ప్రారంభించిన ఇంద్రధనుష్ ద్వారా మూడు సంవత్సరాలలో రూ. 70 వేల కోట్లు అందిస్తామని ప్రకటించారు. తర్వాత 2017లో రూ. 2.11 లక్షల కోట్లను ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఈక్విటీలుగా పెడతామని, దీనిలో రూ. 1.35 లక్షల కోట్లు రీకాపిటలైజేషన్ బాండ్ల ద్వారా ప్రభుత్వం నుండి వస్తాయని, మరో రూ. 18,139 కోట్లు ఇంద్రధనుష్ పథకంలో మిగిలిన మొత్తమని, మిగతా రూ. 57,861 కోట్లను బ్యాంకులు మార్కెట్ల నుండి సమకూర్చుకోవాలని చెప్పింది. ఈ విధంగా రుణాల రద్దు, బ్యాంకులకు పెట్టుబడులు అందించటం పేరుతో బాండ్లు, ఈక్విటీల ద్వారా నిధులు సమకూర్చుకోమంటూ బ్యాంకులను ప్రైవేటీకరణ బాట పట్టిస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమాలు కుంటుపడతారు

బ్యాంకులు ప్రభుత్వ రంగంలో ఉండటంతో అభివృద్ధి కుంటుబడిందని, వాటిని ప్రైవేటీకరిస్తే దేశం శరవేగంతో వృద్ధి చెందుతుందని సరళీకరణవాదులు ప్రచారం చేస్తున్నారు. కాని బ్యాంకులు ప్రైవేటువారి చేతుల్లోకి పోతే దేశం అభివృద్ధి చెందకపోగా అభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతుంది. ప్రైవేటు వారి ఆధీనంలోని బ్యాంకులు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రుణాలను ఇస్తాయా? తమకు లాభాలు రావటానికి సంవత్సరాల తరబడి నిరీక్షిస్తాయా? ఆ ప్రాజెక్టులకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోతే అభివృద్ధి మాటేమిటి? ఆ రంగాలలో అభివృద్ధి జరగకుండా దేశం ఎలా ముందుకు పోతుంది? బ్యాంకులు ప్రభుత్వ రంగంలో ఉండటం వలన ప్రజల పొదుపు, ఆదాయాలను ప్రభుత్వం తన అవసరాలకు, దేశ అభివృద్ధికి వినియోగించుకొంటున్నది. బ్యాంకులు ప్రైవేటువారి చేతుల్లోకి పోతే ప్రజల పొదుపును వారి స్వప్రయోజనాల కోసం వినియోగించుకొంటారు. ప్రజల డబ్బుకు భద్రత ఉండదు. రైతులు, వ్యవసాయ కార్మికులు, చిన్న వృత్తులు, వ్యాపారాలు చేసేవారికి రుణాలు లభించవు. బ్యాంకుల లోకి వచ్చిన డబ్బును తమ ఇష్టం వచ్చినట్లుగా వినియోగించుకొంటారు. డిపాజిట్‌దారుల సొమ్ముకు భద్రత ఉండదు. ప్రజల ప్రయోజనాలు, దేశ అభివృద్ధికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కారణంగానే స్వాతంత్ర్యానంతరం ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేశారు. ఇపుడు ఆ అనుభవాలను పక్కన పెట్టి బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం బ్యాంకులను ప్రైవేటీకరించటానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నది.



## ఆచార్యగా మెగాస్టార్ - అధ్యాపకుడుగా పవర్ స్టార్..?





టాలీవుడ్ ఇండస్ట్రీలో డైరెక్టర్ హరీష్ శంకర్.. రూట్ వేరని నిరూపించుకున్నాడు. మాస్ కమర్షియల్ సినిమాలు తీయడంలో హరీష్ తనకంటూ సపరేట్ గుర్తింపు తెచ్చుకున్నాడు. అయితే 9ఏళ్ల క్రితమే హరీష్ శంకర్ – పవన్ కళ్యాణ్ కాంబినేషన్ లో 'గబ్బర్ సింగ్' సినిమా రూపొందిన సంగతి తెలిసిందే. ఆ మూవీతోనే హరీష్ శంకర్ ఒక్కసారిగా స్టార్ డైరెక్టర్ అయిపోయాడు. కానీ అదే సినిమాతో పవర్ స్టార్ కూడా ఫామ్ లోకి వచ్చాడు. అయితే అలాంటి ఇండస్ట్రీ హిట్ హరీష్ మళ్లీ ఇప్పటివరకు కొట్టలేదు. చివరిగా వరుణ్ తేజ్ హీరోగా 'గద్దలకొండగణేష్' తెరకెక్కించి హిట్ అందుకున్నాడు. అయితే మరోసారి పవన్ కళ్యాణ్ తో హరీష్ సినిమా రానున్న సంగతి విదితమే. ఈసారి ఖచ్చితంగా గబ్బర్ సింగ్ మూవీకి డబుల్ హిట్ అందుకోవాలనే పక్కా ప్రణాళికలో ఉన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ కోసం మంచి మాస్ స్క్రిప్ట్ సిద్ధం చేశారట. పవన్ – హరీష్ కాంబోలో సినిమా రాబోతుందంటేనే అభిమానులలో అంచనాలు ఓ రేంజిలో నెలకొంది. అయితే పవన్ నుండి ఫ్యాన్స్ ఎక్సపెక్ట్ చేస్తుంది కూడా గబ్బర్ సింగ్ లాంటి మాస్ ఎంటర్టైనర్ మూవీనే. అలాగే ఫ్యాన్స్ అంచనాలు అందుకునే విధంగా హరీష్ శంకర్ స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నాడని టాక్. తాజా సమాచారం ప్రకారం.. మళ్లీ పదేళ్లకు అదే వేసవిలో వీరి కాంబో మూవీతో పలకరించేందుకు రంగం సిద్ధం అవుతోందట. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించనున్న ఈ సినిమా ఫస్ట్ పోస్టర్ ఇదివరకే రిలీజ్ చేశారు. సర్దార్ పటేల్ తో పాటుగా సుభాష్ చంద్రబోస్ లను చూపించి పెద్దబాలశిక్ష పుస్తకంతో గులాబీ – స్టైలిష్ బైక్ చూపించి మంచి బజ్ క్రియేట్ చేసాడు హరీష్. ఈ సినిమాలో వినోదంతో పాటు సందేశం కూడా ఉండబోతుందట. తాజాగా పవన్ తో సినిమాకు సంబంధించిన స్క్రీన్ టెస్ట్ పూర్తి చేసాడట హరీష్. ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించి ఓ లుక్ కూడా ఫైనల్ చేశారట. అయితే ఈ సినిమా పరిస్థితి సానుకూలంగా ఉన్నప్పుడు స్టార్ట్ చేస్తారని టాక్. ఇదిలా ఉండగా.. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ అధ్యాపకుడుగా కనిపించనున్నట్లు సమాచారం. పవన్ తో కాలేజీ లెక్చరర్ రోల్ చేయించాలని హరీష్ ఎప్పటినుండో ప్లాన్ చేసాడట. నిజానికి మిరపకాయ్ సినిమా కూడా పవన్ దృష్టిలో పెట్టుకొని రాసుకున్నదేనట. కానీ అందులో రవితేజ నటించి సూపర్ హిట్ అందుకున్నాడు. అయితే తాజాగా పవన్ కళ్యాణ్ తో లెక్చరర్ రోల్ చేయించడానికి ఆల్రెడీ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి ఓ కాలేజీ సెట్ కూడా వేసినట్లు తెలుస్తుంది. మరి షూట్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందో కానీ సినిమా పై అంచనాలు మాత్రం భారీగానే క్రియేట్ అయ్యాయి. ప్రస్తుతం పవన్ హరిహరవీరమల్లు – ఏకే రీమేక్ సినిమాలు చేస్తున్నాడు.

## అవెంజర్ అవ్వాలనుకుంటోందట!





వరుసగా లేడీ ఓరియెంటెడ్ కథాంశాల్ని ఎంచుకుంటూ తనకంటూ ఒక సపరేట్ రూట్ ఉందని నిరూపించింది తాప్సీ. బాలీవుడ్ లో అడుగుపెడుతూనే చక్కని విజయాల్ని ఖాతాలో వేసుకున్న ఈ బ్యూటీ ఇటీవల పలు బయోపిక్ చిత్రాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది. టీమిండియా కెప్టెన్ మిథాలీ రాజ్ పాత్రలోనూ నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇవేవీ తాప్సీ అసలు కలలు కావు. రియాలిటీలో వేరొక కల ఉంది. దానిని సాధించుకోవడమే ధ్యేయంగా పావులు కదుపుతోంది. ఇంతకీ తాప్సీ కన్న ఆ కొత్త కల ఏమిటి? అంటే.. తనను తాను వెండితెరపై సూపర్ హీరోగా చూసుకోవాలని కలలుగంటోంది. తాను అవెంజర్ అవ్వాలనుకుంటోందట. తాజాగా వోగ్ కవర్ పేజీపై దర్శనమిచ్చిన తాప్సీ ఇంటర్వ్యూలో ఈ హాటెస్ట్ అప్ డేట్ చెప్పింది. ఇంకా పేపర్ పైనే ఉంది. తాప్సీ సూపర్ హీరోగా కనిపించవచ్చు. ఆమె కోరికల జాబితాలో తదుపరిది ఏమిటంటే.. అవెంజర్ అవ్వాలని కోరుకుంటున్నానని తాప్సీ అంగీకరించింది. కాబట్టి కెప్టెన్ మార్వెల్ గా ఆమె సంతకం చేసిన రోజు మిషన్ పూర్తవుతుంది. 22 మే 2021 వోగ్ ఇండియా మే-జూన్ 2021 సంచికలో పూర్తి విషయాల్ని వెల్లడించింది తాప్సీ. ఇక తాప్సీ ఇటీవలే పూణే బ్యాడ్మింటన్ టీమ్ యజమానురాలు అయ్యింది. పూణే-7 ఏసెస్ త్వరలో ప్రీమియర్ లీగ్ ఆడనుంది. అలాగే తన సోదరితో కలిసి షాగున్ – ది వెడ్డింగ్ ఫ్యాక్టరీ పేరుతో ఈవెంట్ మేనేజ్ మెంట్ కంపెనీని తాప్సీ విజయవంతంగా రన్ చేస్తోంది. వోగ్ జూన్ కవర్ పేజీపై తాప్సీ లుక్ ని మనీష్ మల్హోత్రా అండ్ టీమ్ డిజైన్ చేశారు. 'నూరానియత్' సీక్విన్ స్లిప్ డ్రెస్ .. చెవిపోగులు.. 18 కే బంగారు ఉంగరంలో సెమీ విలువైన రాయి సెట్.. తారా ఫైన్ జ్యువెలరీ .. ఎటర్నిటీ బ్యాండ్.. డియోసా ఉంగరాలు.. ఇంత సెటప్ ఉంది. మితేష్ రజని కేశాలంకరణ చేశారు.

## భర్తతో కలిసి నమిత గుడులు గోపురాలకు



ఈవీవీ తనయుడు ఆర్యన్ రాజేష్ సరసన సొంతం సినిమాతో తెలుగు పరిశ్రమకు పరిచయమైన నమిత కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. జెమిని- బిల్లా- సింహా లాంటి క్రేజీ చిత్రాల్లో నటించింది. కాలక్రమంలో అవకాశాలు తగ్గడంతో ఐటెమ్ నంబర్లతోనూ మెరిపించింది ఈ బ్యూటీ. ప్రస్తుతం వెబ్ సిరీస్ లలోనూ నటిస్తూ నమిత బిజీగా ఉన్నారు. ఇటీవల నటుడు వీరేంద్రను పెళ్లాడి లైఫ్ లో సెటిలైన సంగతి తెలిసిందే. ఇక పెళ్లి తర్వాత పీసీవోడీ – ఓవర్ వెయిట్ సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక కసరత్తులు చేసానని తెలిపారు. ప్రస్తుతం నెమ్మదిగా మునుపటి రూపానికి మారేందుకు ప్రయత్నిస్తోందట. ఇటీవల తన భర్తతో కలిసి నమిత దేవాలయాలను సందర్శిస్తోంది. దీనికి సంబంధించిన కొన్ని ఫోటోలను తన సోషల్ మీడియాలో పంచుకోగా వైరల్ గా మారాయి. వీరేంద్ర పంచె కట్టులోనూ కనిపిస్తుండగా నమిత ట్రెడిషనల్ శారీలో కనిపించారు. కొద్ది రోజుల క్రితం నమిత థియేటర్ పేరుతో ఓటీటీని ప్రారంభించి అందులో సినిమాల్ని స్ట్రీమింగ్ చేసేందుకు ఈ జంట భారీ ప్రణాళికల్లో ఉన్నారు. చిన్న చిత్రాలు.. లఘు చిత్రాల్ని ఈ ఓటీటీ కోసం నిర్మించనున్నారని తెలిసింది. డిప్లొమా గ్రాడ్యుయేట్ రవివర్మ ఫిల్మ్ టెక్నాలజీలో అనుభవం ఘడించి అనేక కార్పొరేట్ వ్యాపారాలలోకి ప్రవేశించారు. నిజమైన సంఘటనల ఆధారిత కంటెంట్ ను %ు% కోసం అతడు రెడీ చేస్తారు అని ఒక ప్రకటనలో తెలిపింది. నవతరానికి ఈ ఓటీటీలో అవకాశాలు కల్పిస్తామని నమిత వెల్లడించారు.

## మహేష్ నుండి అదిరిపోయే అప్డేట్స్..?



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు.. ప్రస్తుతం 'సర్కారు వారి పాట'తో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేసేందుకు సన్నద్ధం అవుతున్నాడు. పరశురామ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో మహేష్ బాబు సరసన ఫస్ట్ టైం కీర్తిసురేష్ నటిస్తోంది. గతేడాది సరిలేరు నీకెవ్వరూ మూవీతో బ్లాక్ బస్టర్అందుకున్న మహేష్.. కొన్నేళ్లుగా వరుస బ్లాక్ బస్టర్స్ ఖాతాలో వేసుకుంటున్నాడు. శ్రీమంతుడు నుండి వరుసగా భరత్ అనే నేను మహర్షి సరిలేరు నీకెవ్వరూ సినిమాలతో సక్సెస్ జర్నీ కంటిన్యూ చేస్తున్నాడు. ప్రస్తుతం 'సర్కారు వారి పాట' మూవీ పై ఫ్యాన్స్ అంచనాలు ఓ రేంజిలో నెలకొన్నాయి. అయితే సర్కారు పాట టైటిల్ నుండి మోషన్ పోస్టర్ వరకు అన్ని ఈ సినిమా పై మరింత హైప్ క్రియేట్ చేసాయి. దర్శకుడు పరశురామ్ కూడా ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నాడు. మహేష్ అభిమానులకు సర్కారు పాట పక్కా అదిరిపోయే ట్రీట్ ఇస్తుందని నమ్మకంతో ఉన్నారు మేకర్స్. డైరెక్టర్ పరశురామ్ తో కూడా మహేష్ కు ఇదే ఫస్ట్ సినిమా. ఇక దూకుడు – బిజినెస్ మెన్ – ఆగడు మ్యూజికల్ హిట్స్ తర్వాత తమన్ ఇప్పుడు మళ్లీ మహేష్ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇదిలా ఉండగా.. ప్రతి ఏడాది మహేష్ తండ్రి సూపర్ స్టార్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఏదొక అప్డేట్ ఖచ్చితంగా రిలీజ్ చేస్తాడు మహేష్. మరి ఇప్పుడు మే 31 ఎప్పుడు వస్తుందా అని ఆత్రంగా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. అయితే ఈసారి సర్కారు వారి పాట నుండి న్యూ పోస్టర్ లేదా టీజర్ రిలీజ్ అవుతుందని ఎక్సపెక్ట్ చేస్తున్నారు. ఓవైపు ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో రికార్డులు క్రియేట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. సూపర్ స్టార్ సినిమాలకు సంబంధించిన ప్రతిదీ అభిమానులు ట్విట్టర్ వేదికగా రికార్డులు బ్రేక్ చేస్తుంటారు. ఇప్పటికి మహేష్ ట్వీట్లకు సంబంధించి లైక్స్ – రీట్వీట్స్ రికార్డులు అలాగే ఉన్నాయి. ఈసారి అంతకుమించి ఉండేలా సంచలనం సృష్టించాలని ఫ్యాన్స్ ప్లాన్ వేస్తున్నారని సమాచారం. మైత్రి మూవీస్ తో పాటుగా 14రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ – జిఎంబి ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. అయితే ఈ సినిమాతో మహేష్ -త్రివిక్రమ్ కాంబినేషన్ మూవీ నుండి కూడా అప్డేట్ రానుందని ఎక్సపెక్ట్ చేస్తున్నారు. కానీ ఆరోజు అప్డేట్ కాకుండా సినిమా పూజా కార్యక్రమం నిర్వహిస్తారేమో అని ఇండస్ట్రీలో రూమర్స్ వినిపిస్తున్నాయి. చూడాలి మరి అప్డేట్స్ ఏమేమి ఉన్నాయో..!

## రాధే .. సల్మాన్ భాయ్ కి 100 కోట్ల ప్రాఫిట్



ఈద్ కానుకగా సల్మాన్ ఖాన్ నటించిన రాధే -యువర్ మోస్ట్ వాంటెడ్ భాయ్ థియేటర్లలో ఓటీటీలో ఏకకాలంలో రిలీజైన సంగతి తెలిసిందే. జీప్లెక్స్ లో పే-పర్ వ్యూ విధానంలో రిలీజైంది. ప్రభుదేవా దర్శకత్వం వహించిన ఈ సినిమాకి కూడా యథావిధిగా మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. అయితే ఈ సినిమా వల్ల సల్మాన్ ఖాన్ కి లాభమా? నష్టమా? అని ప్రశ్నిస్తే.. ఆయన 100కోట్లు ఖాతాలో వేసుకుని సేఫ్ గేమ్ ఆడారని ట్రేడ్ చెబుతోంది. ఈ సినిమాని జీ సంస్థకు 230కోట్లకు అమ్మారు. కానీ ఆ తర్వాత సవరించిన ధరతో 190 కోట్లు చెల్లిస్తే సరిపోతుందని ఏకంగా 40కోట్ల మేర తగ్గింపు తో డీల్ పూర్తి చేసారు. ఈ డీల్ తో లాభనష్టాలన్నిటినీ జీ సంస్థ భరించాల్సి ఉంటుంది. ఇక ఈ సినిమా కోసం సల్మాన్ ఖాన్ నిర్మాణ సంస్థ 90కోట్ల బడ్జెట్ ని ఖర్చు చేసింది. అంటే మిగతా 100కోట్లు లాభం అన్నమాట. రాధే వల్ల జీ స్టూడియోస్ కు లాభమా నష్టమా? అంటే.. వాళ్లకు కూడా ఎలాంటి నష్టం లేదు. ఇది లాభదాయకమైన ప్రాజెక్టుగా నిలుస్తోందట. దాదాపు 40 దేశాల్లో ఈ చిత్రం రిలీజైంది. ఇండియాలో సెకండ్ వేవ్ వల్ల పరిమిత థియేటర్లలో విడుదలైంది.



## తెలుగు సినిమాను దత్తత తీసుకుంటానంటున్న నాగార్జున!

మొన్నామధ్య ఓ సినిమా ఫంక్షన్లో చిరంజీవి మాట్లాడుతూ.. తన 'ఖైదీ' చిత్రాన్ని మేకర్స్ తనకు అంకితం ఇచ్చారని కానీ.. ఆ సినిమాకు సంబంధించిన ప్రింట్ కోసం చాలా ఇబ్బంది పడాల్సి వచ్చిందని చెప్పారు. 40 సంవత్సరాల కిందటి సినిమాకే ఇలాంటి ఇబ్బంది వస్తే.. అంతకు ముందు వచ్చిన చిత్రాల సంగతేంటీ? అన్న ప్రశ్న రాకమానదు. ఇలాంటి ప్రశ్న నాగార్జునకు ఎప్పుడు వచ్చిందో తెలియదుగానీ.. తెలుగు సినిమాలన్నింటినీ భద్రపరిచే కార్యక్రమం తీసుకోబోతున్నారట. ఈ మేరకు ఓ మూవీ మ్యూజియం ఏర్పాటు చేయాలని భావిస్తున్నారట. టాలీవుడ్లో వచ్చిన ఆణిముత్యాల్లాంటి చిత్రాలను భద్రపరచడంతోపాటు.. ఆయా సినిమాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచేలా డిజిటల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారట నాగార్జున. ఆధునిక పరిజ్ఞానాన్ని ఆధారం చేసుకొని అందరూ గర్వించేలా ఈ మ్యూజియం ఏర్పాటు చేయాలని చూస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే డిజిటల్ యుగం వేగం అందుకున్నసంగతి తెలిసిందే. జనాలు ఎలాంటి ఇన్ఫర్మేషన్ కావాలన్నా.. గూగుల్ చేయడమో ఇంకో మార్గంలో ఆన్ లైన్లో వెతకడమో చేస్తున్నారు. అందువల్ల.. నాగార్జున కూడా డిజిటల్ మ్యూజియం అందుబాటులోకి తెచ్చేందుకు ట్రై చేస్తున్నారట. మరి ఈ ప్రయత్నం ఎంత వరకు వచ్చింది? ఎప్పుడు ప్రేక్షకులకు అందుబాటులోకి వస్తుంది అన్నది చూడాలి.

## చై-సామ్ మరోసారి జంటగా..!

కెరీర్ లో ఎన్ని బ్లాక్ బస్టర్లు ఉన్నా నాగచైతన్య- సమంత ఇద్దరికీ మజిలీ ఎంతో ప్రత్యేకమైన చిత్రం. లవ్ ఎమోషనల్ డ్రామా కథాంశంతో తెరకెక్కిన చిత్రమిది. నాగచైతన్య – సమంత జంట నటనకు గొప్ప పేరొచ్చింది. మజిలీ సక్సెస్ తర్వాత సీక్వెల్ ఉంటుందని దర్శకుడు శివ నిర్వాణ ప్రకటించారు. కానీ దానిపై ఇటీవల ఎలాంటి సమాచారం లేదు. తాజా సమాచారం మేరకు ఈ జంట కలిసి నటిస్తారు. అయితే అది మజిలీ సీక్వెల్లో కాదు. కళ్యాణ్ కృష్ణ బంగార్రాజులో నాగ చైతన్య – సమంతా కలిసి నటించనున్నారు. ఇప్పటికే ఈ జంట స్క్రిప్ట్ విని ఓకే చెప్పారని తెలిసింది. నాగ్ – రమ్యకృష్ణ ప్రధాన పాత్రధారులుగా కళ్యాణ కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 2016 సూపర్ హిట్ సోగ్గాడే చిన్ని నాయనకు సీక్వెల్. మహమ్మారి పరిస్థితులు సద్దుమణిగాక షూటింగ్ ప్రారంభమవుతుంది. చైతూ ప్రస్తుతం విక్రమ్ కె.కుమార్ దర్శకత్వం వహిస్తున్న థాంక్యూ చిత్రీకరణతో బిజీగా ఉన్నారు. మరో చిత్రం లవ్ స్టోరీ విడుదలకు సిద్ధంగా ఉంది. సమంత తదుపరి ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 అనే వెబ్ సిరీస్ లో కనిపిస్తుంది. శాకుంతలం -కాథువాకుల రేండు కాదల్ చిత్రాల్లో కూడా నటిస్తోంది.








Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com